జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php








సంపుటి 13 సంచిక 292 విశాఖపట్నం | గురువారం 08 జులై 2021 | 8 పేజీలు | వెల : 5.00


# కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం






దిల్లీ,జులై 07, ప్రజాపాలన ప్రతినిధి: కొత్తగా నియమితులైన కేంద్ర మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్రపతి భవన్‌లో జరిగింది. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ .. కొత్త మంత్రులతో ప్రమాణం చేయించారు. కొవిడ్ నిబంధనల మధ్య రాష్ట్రపతి భవన్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధాని నరేంద్రమోదీ, హోం మంత్రి అమిత్ షా, పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ప్రధాని మోదీ రెండో సారి అధికారంలో వచ్చిన తర్వాత చేపట్టిన తొలి మంత్రివర్గ విస్తరణ ఇదే.




## అంబేద్కర్ కలల సాకార దిశగా..
## PARS వడి వడిగా అడుగులు..



విశాఖపట్నం, జులై 7 ప్రజా పాలన ప్రతినిధి :బహుజనులు పాలకులు కావాలని అంబేద్కర్ కలలు కన్నారని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఏకగ్రీవంగా తీర్మానించింది..మాస్టర్ కీ ఛానల్ డైరెక్టర్ మాటూరి శ్రీనివాస రావు అధ్యక్షతన బుధవారం విశాఖపట్నం పౌర గ్రంధాలయం లో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి చర్చ కార్యక్రమం జరిగింది.ఈ కార్యమానికి పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కె. శివ భాగ్యారావు ముఖ్య అతిధిగా పాల్గున్నారు. పూలే.. అంబేద్కర్ ఆశయాల కొనసాగింపుగా బహుజనులు (మిగతా 2లో..)

## నదీ జలాల హక్కుల్ని తాకట్టు పెట్టొద్దు:చంద్రబాబు




అమరావతి,జులై 07, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా సమయంలో రైతులను ఆదుకోవడంలో జగన్ రెడ్డి విఫలమయ్యారని మాజీ సీఎం చంద్రబాబు మండిపడ్డారు. రాష్ట్రంలో ఏ పంటకూ మద్దతు ధర దక్కడం లేదన్నారు. రైతు ఉత్పత్తుల్ని ప్రభుత్వమే కొనాలని, పంటల బకాయిలు చెల్లించాలన్నారు. రైతు భరోసా కింద రాష్ట్ర నిధుల నుంచి రూ.13500 ఇస్తామని చెప్పి రూ.7,500 ఇస్తున్నారని పేర్కొన్నారు. ధరల స్థిరీకరణ నిధి, ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటుపై మాట తప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోటార్లకు మీటర్లు బిగించే పథకం రద్దు చేయాలని సూచించారు. నదీ జలాల హక్కుల్ని తాకట్టు పెట్టొదని, అలాగే రైతు లోకాన్ని దగా చేయొద్దన్నారు.

## రాజధాని నిర్ణయం రాష్ట్రానికి సంబంధించిన అంశం: కేంద్రం

అమరావతి,జులై 07, ప్రజాపాలన ప్రతినిధి: రాజధాని నిర్ణయం రాష్ట్రానికి సంబంధించిన అంశమని కేంద్ర ప్రభుతం పేర్కొంది. సమాచార హక్కు చట్టం ద్వారా కేంద్రం స్పష్టం చేసింది. హైదరాబాద్‌కు చెందిన చైతన్యకుమార్‌రెడ్డి, ప్రధానికి రాసిన లేఖలో ఏపీ రాజధాని గురించి ప్రశ్నలు సంధించారు. కేంద్ర హోంశాఖకు చైతన్యకుమార్ లేఖను సీఎంవో పంపింది. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, పరిపాలనా వికేంద్రీకరణ చట్టం కింద ఏపీ ప్రభుత్వం 3 రాజధానుల్ని ఏర్పాటు చేసినట్లు కేంద్ర హోంశాఖ పేర్కొంది. 3 పరిపాలనా కేంద్రాలు ఉంటాయని కేంద్ర హోంశాఖ పేర్కొంది. రాజధాని అనేది రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయమని కేంద్రం స్పష్టం చేసింది.

# సంక్షేమంతోనే జ'గన్'

విజయవాడ, జూలై 7,: ప్రధాన ప్రతిపక్షం టీడీపీ ఆవేదన ఏంటి? రాజకీయంగా వైసీపీపై పైచేయి సాధించేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో ఎందుకు వెనుకబడి పోతోంది ? అంటే.. కేవలం రెండేళ్ల కాలంలో సీఎం జగన్ లక్ష కోట్ల రూపాయల మేరకు ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల రూపంలో పంచడమే అంటున్నారు పరిశీలకులు. గత రెండేళ్ల కాలంలో వివిధ పథకాల కింద రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా రూ.1,00,116.35 కోట్లను అర్హులైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా బదిలీ చేసి రికార్డు సృష్టించింది. వివిధ పథకాల ద్వారా లబ్ధిదారులు 6,53,12,534 ప్రయోజనాలను పొందారు.రెండేళ్ల కాలంలోనే ఇంత పెద్ద ఎత్తున అర్హులైన పేదల బ్యాంకు ఖాతాలకు వివిధ పథకాల ద్వారా నేరుగా నగదు బదిలీ చేయడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం. లక్ష కోట్ల రూపాయలకు పైగా నగదు బదిలీ చేయడమే కాకుండా.. ఎక్కడా ఒక్కరూపాయి అవినీతి లేకుండా ముందుకు సాగడం.. ఆయా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం వంటివి ప్రభుత్వానికి మంచి మార్కులు వేసేలా చేశాయి. అదే సమయంలో కులం, మతం, వర్గం, ప్రాంతం, రాజకీయాలకు అతీతంగా కేవలం అర్హత ప్రమాణికంగా లబ్ధిదారుల ఖాతాలకు నగదు బదిలీ జరిగింది. ఇదే ప్రధాన ప్రతిపక్షం టీడీపీకి ప్రధాన ఇబ్బందిగా మారింది.నిజానికి చంద్రబాబు హయాంలో ఇంత పెద్ద ఎత్తున సంక్షేమం పేరిట.. ఆయన నిధులు ప్రజలకు పంచింది లేదు. ఒకవేళ పంచినా.. సరిగ్గా ఎన్నికలకు ముందు అమలు చేసిన పసుపు-కుంకుమ ఒక్కటే కనిపిస్తోంది. అది కూడా ఒకేసారి ఇచ్చింది కాదు. మూడు విడతలుగా ఇచ్చారు. ఇక 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబును అధికారంలోకి తీసుకువచ్చిన రైతు రుణ మాఫీ అట్టర్ ఫ్లాప్ అయ్యి.. చంద్రబాబుకు గత ఎన్నికల్లో పెద్ద దెబ్బే అయ్యింది. ఇలా బాబు మాట ఇచ్చి చేయలేదన్న కారణాలతో టీడీపీపై విశ్వాసం సన్నగిల్లింది. దీనిని మళ్లీ రాబట్టుకునేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు ఎంత ప్రయత్నం చేస్తున్నా.. ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో సంక్షేమ కార్యక్రమాల్లోనూ లోపాలు ఎత్తి చూపించే ప్రయత్నం చేసింది.అయితే.. ఈ ప్రయత్నం కూడా మార్కులు రాబట్టలేకపోయింది. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్న చంద్రబాబు.. వ్యూహం మార్చి.. వ్యక్తిగత ఇమేజ్‌ను మరోసారి ఇబ్బందిలోకి నెట్టేలా.. జగన్‌పై వ్యవహారాలు నడిపిస్తున్నారని అంటున్నారు వైసీపీ నేతలు. ఈ క్రమంలో జగన్ పాలన వేస్ట్ అని అనిపించేలా ప్రజల్లో చర్చ జరగాలని కోరుకుంటున్నారు. దీంతో టీడీపీ అనుకూల మీడియాలోనూ ప్రచారం చేస్తున్నారు. సో.. ఇలా లక్ష కోట్ల రూపాయల సంక్షేమం టీడీపీని భయపెడుతోందని అంటున్నారు. మరి ఈ భయం పోయేవరకు ఇలానే చేస్తారో.. లేక పంథా మార్చుకుంటారో చూడాలి.






## దేవదాయశాఖ అధికారులకు కోర్టు ధిక్కరణ నోటీసులు

ఏలూరు,జులై 07, ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ గోదావరి జిల్లా దేవదాయశాఖ అధికారులకు హైకోర్టు.. కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. దేవదాయ ముఖ్యకార్యదర్శి, కమిషనర్, ద్వారకాతిరుమల ఈవోకు హైకోర్టు ఈ నోటీసులు జారీ చేసింది. 27శాతం మధ్యంతర భృతి అమలు చేయడం లేదంటూ హైకోర్టులో ఎన్ఎంఆర్‌లు పిటిషన్ దాఖలు చేశారు. మధ్యంతర భృతి అమలు చేయాలని డిసెంబర్‌లో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వులను దేవదాయ శాఖ అధికారులు అమలు చేయడం లేదు. దీంతో అధికారులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసి.. ఈ నెల 21న హాజరుకావాలని ఆదేశాలిచ్చింది.

# ఆగస్టు 15 నుంచి పాఠశాలల ప్రారంభం

## నాడు-నేడు, జగనన్న విద్యా కానుకపై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి,జులై 07, ప్రజాపాలన ప్రతినిధి: ఆగస్టులోపు విద్యాసంస్థల్లో నాడు-నేడు పెండింగ్ పనులు పూర్తి కావాలని అధికారులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. ఈనెల 15 నుంచి ఆగస్టు 15వరకు వర్క్‌బుక్స్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. నాడు-నేడు కింద పనుల కోసం రూ.16 వేల కోట్లతో బడ్జెట్ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. నాడు నేడు, జగనన్న విద్యా కానుకపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష చేపట్టారు. ఈ సమావేశానికి విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

**నూతన విద్యా విధానం**

నూతన విద్యా విధానం అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం సమీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, విద్యావంతులైన నైపుణ్యం గల టీచర్లతో బోధన అందించాలని తెలపారు. మెరుగైన మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా టీచర్లు ఉండాలన్నారు. ఈ లక్ష్యాల కోసమే నూతన విద్యా విధానం అమలు చేస్తున్నామన్నారు. ఒక్క స్కూల్ కూడా మూసివేయకూడదని, ఒక్క టీచర్‌ను కూడా తొలగించకూడదని ఆదేశించారు. నూతన విద్యా విధానం ప్రతిపాదనలను ఈ వారంలో ఖరారు చేయాలన్నారు. నాడు-నేడు పనులను యథావిధిగా కొనసాగించాలని, షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తికావాలని అధికారులను ఆదేశించారు.

**టీచర్లకు వ్యాక్సినేషన్**

ఆగష్టు 15 తర్వాత పాఠశాలలు ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఆగష్టు 15 లోపు టీచర్లకు వ్యాక్సినేషన్ వేసేందుకు కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆగష్టులోనే విద్యా కానుక, నాడు-నేడు రెండో విడత పనులు ప్రారంభం కావాలన్నారు. తొలివిడత పనులు పూర్తైన పాఠశాలలను ప్రజలకు అంకితం చేయనున్నట్లు తెలిపారు.



# కొత్త మంత్రుల ప్రమాణ స్వీకార దృశ్యాలు







## అంబేద్కర్ కలల సాకార దిశగా PARS వడి వడిగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

మరిన్ని పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.. బిసి ల ప్రతినిదిని ముఖ్య మంత్రిని చేయడం పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ముఖ్య ఉద్దేశం అన్నారు.. ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాటా అన్న నినాదం తో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో అంబేద్కర్ టీవి డైరెక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి మాట్లాడుతూ కుల వేదనతో నలిగిపోతున్న, ఆత్మ గౌరవం లేని మనుధర్మ శాస్త్రన్ని అంబేద్కర్ మంటల్లో తగల బెట్టరన్నారు.. అంటువంటి చైతన్యం బహుజనుల్లో రావాల్సిన అవసరం ఉందన్నారు. పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి మేనిఫెస్టో కమిటీ అధ్యక్షులు డాక్టర్ పి. అప్పారావు మాట్లాతూ లో వర్ణాలు, వర్గాలు ఒక్కటే అన్న విషయం గుర్తు ఎరగాలన్నారు. వర్ణాలు, వర్గాలు ఐక్య మైనప్పుడే బహుజన రాజ్యాధికారం సాధ్యం అన్నారు. ఈ చర్చ కార్యక్రమం లో జిల్లా ఒ బి సి డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె. శ్రీనివాస రావు, ఆంధ్రప్రదేశ్ దళిత బహుజన అధ్యక్షులు చింతాడ సూర్యం, రాయల సీమ రిజర్వేషన్ ఎంపోలయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎం. డి నాగభూషణ్, డైరెక్టర్ అల్లాడి పున్నారావు,, పూలే, అంబేద్కర్ కమిటీ సభ్యులు, అంబేద్కర్ టీవి డైరెక్టర్లు, దళిత ఐక్య సంఘాల కో కన్వీనర్ కొత్తపల్లి వెంకటరమణ దళిత హక్కుల పోరాట సమితి నాయకులు జే వి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తరలింపుపై మీనమేషాలు

విశాఖపట్టణం, జూలై 7, :పాలనా రాజధానిని విశాఖకు తరలించే ఆలోచనపై సర్కారే సందిగ్ధంలో ఉన్నట్లు కనిపిస్తోంది. ఏడాదిగా నలుగుతున్న తరలింపు వ్యవహారం ఇప్పట్లో కొలిక్కి వచ్చే పరిస్థితి కనిపించడం లేదని ఉన్నతస్థాయి అధికారులు అంటున్నారు. ముందుగా ముఖ్యమంత్రి విశాఖకు వెళ్లిపోతారని, తరువాత దశలవారీగా శాఖాధిపతులు, ఆ తరువాత సచివాలయం వెళ్తుందని మంత్రులు, సలహాదారులు చెబుతున్నప్పటికీ ఇప్పట్లో ఆ విషయం ముందుకు సాగే అవకాశాలు కనిపించడం లేదని సమాచారం. ప్రధానంగా విశాఖలో రాజధాని ఏర్పాటు చేయాలంటే సచివాలయానికు పాతిక నుంచి 30 ఎకరాల విస్తీర్ణంలో ఉండే భవన సముదాయం అవసరమని అధికారులు అంటున్నారు. వందకు పైగా ఉన్న శాఖాధిపతుల కార్యాలయాలకు కూడా భవనాలను సమకూర్చాల్సి ఉంటుంది. ఇంత భారీ స్థాయిలో భవనాలు సమకూర్చాలంటే అంత సులువుగా జరిగే పనికాదని సాధారణ పరిపాలనశాఖ అభిప్రాయపడుతున్నట్లు తెలిసింది. ఇప్పట్లో సొంత భవనాలు సమకూర్చుకోవడం సాధ్యం కాని నేపథ్యంలో అద్దెకు భవనాలను సమకూర్చుకోవాల్సి ఉంటుందని వారు చెబుతున్నారు. అయితే, ఇది భారీ వ్యయంతో కూడుకున్నదని చెబుతున్నారు. ఆర్థికశాఖ కూడా ఇదే భావాన్ని వ్యక్తం చేస్తోంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో సొంత భవనాల నిర్మాణం కూడా అసాధ్యమని వారు అంటున్నారు. విజయవాడ, గుంటూరులో తీసుకున్న మాదిరిగా విశాఖలో అద్దెకు భవనాలు తీసుకునే ఆలోచన చేసినప్పటికీ, ప్రస్తుత రాజధానిలో ఉన్న భవనాలను పూర్తిగా ఖాళీ చేస్తేనే ఆ అద్దె సొమ్మును విశాఖలో ఖర్చు చేసే అవకాశాలు ఉంటాయని, అయితే విజయవాడ, గుంటూరుల్లో అద్దె భవనాలను ఆయా శాఖల అధికారులు వెంటనే ఖాళీ చేస్తారా అన్నది ప్రశ్నగానే కనిపిస్తోందని ఆర్థికశాఖ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నుంచి అమరావతికి వచ్చి ఐదేళ్లు దాటిపోయినప్పటికీ ఇంకా కొన్ని భవనాలకు హైదరాబాద్‌లో అద్దె చెల్లించాల్సి వస్తోందని, అఖిలభారత సర్వీసు అధికారులు కూడా హైదరాబాద్, అమరావతిల్లో రెండేసి గృహాలు ఉంచుకోవడం వల్ల రెండు అద్దెలు చెల్లించాల్సి వస్తోందని చెబుతున్నారు.కోర్టు కేసులు, కరోనా వ్యాప్తి కూడా తరలింపునకు




పెద్ద అడ్డంకిగానే కొందరు అధికారులు విశ్లేషిస్తున్నారు. అమరావతి రైతులు వేసిన అనేక కేసులు ఉన్నత న్యాయస్థానాల్లో విచారణలోనే ఉన్నాయి. ఇవి పరిష్కారం కాకుండా తరలింపు సాధ్యం కాదని న్యాయ నిపుణులు చెబుతున్నారు. రైతులు, ప్రభుత్వం తరఫున న్యాయవాదులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఇక గత ఏడాది మార్చి నుంచి రాష్ట్రాన్ని కుదిపేస్తున్న కరోనా కూడా తరలింపునకు అడ్డుగానే భావిస్తున్నారు. ఈ సమయంలో వేల మందిని తరలించడం వైద్యపరంగా మంచిది కాదన్న అభిప్రాయాన్ని వైద్య శాఖ కూడా వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే అన్నీ సద్దుమణిగితే తరలింపు పూర్తి చేసేందుకు మరో ఏడాది పడుతుందని సీనియర్ అధికారులు కొందరు అంటున్నారు.

# రఘువీరా రీ ఎంట్రీ....



అనంతపురం, జూలై 7, :రఘువీరారెడ్డి. కాంగ్రెస్ పార్టీ నవ్యాంధ్ర మాజీ అధ్యక్షుడు. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను చేపట్టిన ఆయన రెండు ఎన్నికల్లో కీలక పాత్ర పోషించారు. అయితే.. 2014, 2019 ఎన్నికల్లో పార్టీ కనీసం ఒక్క స్థానంలోనూ విజయం దక్కించుకోకపోవడంతో ఆయన ఒకింత హర్ట్ అయ్యారు. దీంతో పార్టీ నుంచి దూరంగా ఉన్నారు. చివరకు ఈ రెండు ఎన్నికల్లోనూ ఆయన పెనుగొండ, కళ్యాణదుర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా కూడా విజయం సాధించలేకపోయారు. కాంగ్రెస్‌లో ఈదడం తన వల్ల కాదనుకున్నారో ఏమో గాని పార్టీ అధ్యక్ష పదవిని స్వతంత్రంగానే వదులుకున్నారు. రాహుల్‌కు మద్దతుగా తాను రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఇక, అప్పటి నుంచి రఘువీరా అనంతపురంలోని తన సొంత నియోజకవర్గంలో వ్యక్తిగత జీవనం గడుపుతున్నారు.అయితే.. ఇప్పుడు ఈయన అవసరం కాంగ్రెస్‌కు వచ్చిందని అంటున్నారు పార్టీ నేతలు. ఎందుకంటే.. ప్రస్తుతం.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దారుణంగా ఉంది. అంతేకాదు.. ఎక్కడికక్కడ.. నాయకులు నిరాసక్తతతో ఉన్నారు. ఉన్నదే కొద్ది మంది అయినా.. ఉన్నవారు కూడా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. అటు ఆర్థికంగా.. ఇటు రాజకీయంగా కూడా నేతలు పుంజుకోలేక పోతున్నారు. దీంతో ఇప్పుడు అందరి చూపూ.. రఘువీరారెడ్డి వైపు చూస్తున్నారనేది వాస్తవం. అయితే.. రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్.. సాకే శైలజానాథ్ ఉన్నారు కదా అనే అనుమానం వస్తుంది. సాకే వల్ల పార్టీ పుంజుకోలేక పోతోందని.. సీనియర్ల వాదన. రఘువీరారెడ్డి ఉన్నప్పుడు.. అప్పటి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.అదేవిధంగా .. తన వ్యాఖ్యలతో రాజకీయాలలో వేడి పుట్టించారు. సీనియర్లతోనూ కలుపుగోలుగా ఉన్నారు. దీంతో పార్టీ పుంజుకుంటుందనే ఆశలు.. ఉండేవి. రఘువీరారెడ్డి ఇటు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు అటు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని పాయింట్ పాయింట్ టచ్ చేస్తూ విమర్శలు చేయడంతో పాటు నిరసనలు చేస్తూ వార్తల్లో ఉండేవారు. కానీ, ఇప్పుడు సాకే శైలజానాథ్ వాయిస్ గట్టిగా వినిపించడం లేదు. పైగా ప్రభుత్వాన్ని టార్గెట్ చేయడంలోను.. పార్టీని పుంజుకునేలా చేయడంలోను సాకే విఫలమవుతున్నారనే వాదన వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు అందరి చూపూ.. మళ్లీ ం ఘువీరారెడ్డి అయితే.. బెటర్ అని అంటున్నారు సీనియర్లు. మరి ఆయన ఏం చేస్తారో ? అటు కాంగ్రెస్ అధిష్టానం ఏం చేస్తుందో ? చూడాలి.

# పనిచేసే జర్నలిస్టులు అందరికీ తప్పనిసరిగా అక్రెడిటేషన్ ఇస్తాం-కమీషనరు

అక్రెడిటేషన్ జారీలో అందరికీ న్యాయం

హెల్త్ కార్డులు, భీమా పథకం అమలులోకి తెస్తాం

ఇంటి స్థలాల కేటాయింపు కు చర్యలు

రూ 5 లక్షల అంశం తన పరిధిలో లేదు

ఏ.పి.యు.డబ్ల్యు.జే. కి కమిషనర్ హామీ.

ఆర్థిక సాయం కోసం ఉద్యమం... ఐ. వి.



విజయవాడ, జూలై 7: పనిచేసే జర్నలిస్టులు అందరికీ తప్పనిసరిగా అక్రెడిటేషన్ ఇస్తామని, ఈ విషయంలో అందరికీ న్యాయం చేస్తామని బుధవారం తనను కలిసిన ఏ.పి.యు.డబ్ల్యు.జే. రాష్ట్ర నాయకత్వ బృందానికి సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయకుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ఐ.జే.యు.జాతీయ ఉపాధ్యక్షుడు అంబటి ఆంజనేయులు,ఏ.పి.యు.డబ్ల్యు.జే. అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు, పూర్వాధ్యక్షుడు డి.సోమసుందర్, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబశివరావు, యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చావా రవి, కృష్ణా అర్బన్ జిల్లా కార్యదర్శి కొండా రాజేశ్వరరావు బుధవారం కమిషనర్ ను కలిసి రాష్ట్రంలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలని తక్షణం పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై సవివరమైన చర్చ జరిగింది.ఈ భేటీలో అదనపు సంచాలకులు స్వర్ణలత, ఉప సంచాలకులు కస్తూరి పాల్గొన్నారు.యూనియన్ ప్రతినిధి బృందం లేవనెత్తిన సమస్యలపై కమిషనర్ విజయకుమార్ రెడ్డి అంశాలవారీ స్పందించారు. అక్రెడిటేషన్ జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని, దరఖాస్తుల స్వీకరణకు, సవరణలకు తుది గడువు ఏమీ లేదన్నారు.వెబ్ సైట్ ఓపెన్ లోనే ఉంచుతామని, ఇంకా ఎవరైనా మిగిలిఉంటే వారుకూడా దరఖాస్తులు పెట్టుకోవచ్చుననీ కమిషనర్ యూనియన్ నేతలకు తెలిపారు. పత్రికలకు జీఎస్టీ లేకున్నా ప్రింటింగ్ ప్రెస్ కు జీఎస్టీ ఉంటే దాన్నిపరిగణలోనికి తీసుకుంటామన్నారు.మండలకేంద్రాల్లో విలేఖరిగా పనిచేస్తూ వార్తల క్లిప్పింగులు పెట్టిన అందరికీ సర్క్యులేషన్ నియమాన్ని సడలిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు.ప్రస్తుతం ఏ పత్రికలోనూ పనిచేయకున్నా, ఇరవై సంవత్సరాలకు మించి సర్వీస్ ఉన్న సీనియర్ పాత్రికేయులకు వెటరన్ గా అక్రెడిటేషన్ ఇస్తామన్నారు.అక్రెడిటేషన్లు జారీ అయిన వెంటనే హెల్త్ కార్డులు, ప్రమాద బీమా పథకాల అమలు ప్రారంభిస్తామని కమిషనర్ తెలిపారు.కరోనాతో కన్నుమూసిన పాత్రికేయుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఆర్థికసహాయం అందచేసే విషయంలో జాప్యం జరగడం పై యూనియన్ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దానిపై కమిషనర్ మాట్లాడుతూ ఆర్థికసాయం విషయం తనపరిధిలో లేదని దానిపై ప్రభుత్వపెద్దలు నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇచ్చే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళతానని ఆయన హామీ ఇచ్చారు.అక్రెడిటేషన్ కమిటీలలో జర్నలిస్టుల ప్రాతినిధ్యం ఉండరాదని హైకోర్టు తీర్పులో ఎక్కడా చెప్పలేదని, ఈ విషయమై ప్రభుత్వం పునరాలోచన చేయాలని, జర్నలిస్టులకు ఆయా కమిటీలలో ప్రాతినిధ్యం కల్పించాలని యూనియన్ నేతలు డిమాండ్ చేశారు.జర్నలిస్టులకు గతం నుండీ ఉన్న ప్రాతినిధ్య హక్కును తీసేసిన హైకోర్టు తీర్పును తాము వ్యతిరేకిస్తున్నామని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు మాట్లాడుతూ పెండింగ్ సమస్యలపై ప్రభుత్వం తగువిధంగా స్పందించని పక్షంలో తమ యూనియన్ వివిధ రూపాల్లో పోరాడుతుందని స్పష్టం చేశారు.

# తెలుగు యువత మండల అధ్యక్షుడుగా ఎంపిక చేసిన బివికి కృతజ్ఞతలు:టీడీపీ



గొనెగండ్ల,జులై 07, ప్రజాపాలన ప్రతినిధి: ఎమ్మిగనూరు నియోజకవర్గం గొనెగండ్ల నూతన మండల తెలుగు యువత అధ్యక్షుడుగా నన్ను ఎంపిక చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఎమ్మిగనూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ బివి.జయనాగేశ్వర రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని టీడీపీ మండల తెలుగు యువత అధ్యక్షుడు రంగస్వామినాయుడు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతం చేస్తూ,పార్టీకి పునర్వైభవం తీసుకొస్తామని,మండలంలోని అన్నీ గ్రామాల్లో యువకులను పోగుచేసి డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి గారి గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు.మండల,గ్రామ కమిటీల సమన్వయంతో కలసికట్టుగా పార్టీని పటిష్టం చేస్తూ బివి గారి నాయకత్వంలో ఆయన గెలుపే ధ్యేయంగా పని చేస్తామని అన్నారు.రాబోయే ఎన్నికల్లో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురవేస్తామని అన్నారు.నియోజకవర్గ మండలల్లో టీడీపీ కమిటీలలో అన్నీ సామాజిక వర్గాలకు,యువతకు ప్రాధాన్యత కల్పించడం సంతోషంగా ఉందన్నారు.గొనెగండ్ల మండల కన్వీనర్ గా ఐరన్ బండ నజీర్ గారిని ఎన్నుకొని ముస్లింలకు పెద్దపీట వేసి అన్నీ సామాజిక వర్గాల,యువతకు మండల కమిటీలో సముచిత స్థానం కల్పించిన ఏకైక నాయకుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి గారే అని అన్నారు.బివి గారి నాయకత్వంలో ఇక పై అధికార వైసీపీ ప్రభుత్వం పై ప్రజల పక్షాన ప్రతిపక్ష పార్టీగా మా వంతు పోరాటం చేస్తామని అన్నారు.రాష్ట్రాన్ని ఈ ప్రభుత్వం అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చిందని,ప్రతీ ఒక్కరికీ ఇళ్ళు కట్టిస్తామని మాట ఇచ్చి నేడు కట్టుకోండి డబ్బులు వేస్తాం అంటే ఎలా అని ప్రశ్నించారు.ప్రభుత్వం పేదలకు ఇచ్చిన స్థలాల్లో మౌలిక సదుపాయాలు కల్పించకుండా అదిగో ఇదిగో అంటూ హడావిడి చేస్తోందని అన్నారు. ప్రభుత్వానికీ చిత్తశుద్ధి ఉంటే ఇసుక,ఇటుక,సిమెంట్, ఇనుము అన్నీ కూడా ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# తోట త్రిమూర్తులును ఎం.ఎల్.సి. పదవి నుంచి భర్తరఫ్ చేయాలి: ఆంధ్ర బహుజన ప్రజావేదిక



అనంతపురము, జులై 07, ప్రజాపాలన ప్రతినిధి: అనంతపురము జిల్లా, కదిరిలో "ఆంధ్ర బహుజన ప్రజావేదిక" ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రెస్ మీట్" నందు రాష్ట్ర అధ్యక్షులు అంపావతిని గోవిందు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలోని రామచంద్రపురం డివిజన్ లో వెంకటాయపాలెం శిరోముండనం కేసులో ఏ1 ముద్దాయి తోట త్రిమూర్తులు. అటువంటి ముద్దాయికి గవర్నర్ కోటాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎం.ఎల్.సి.పదవి ఇవ్వడం చాలా సిగ్గుచేటు. ఎందుకంటే గవర్నర్ కోటా అనేది సమాజానికి ఎనలేని సేవలు చేసిన వారికి, మంచి విద్య కలిగి అపార జ్ఞానం, తెలివితేటలు, ఉన్నత భావాలు ఉన్న వారికి, క్రీడలు, సాహిత్యం తదితర రంగాల్లో ప్రావీణ్యమున్న వారికి రాజ్యాంగం శాసనమండలిలో అవకాశం కల్పించింది. వీరు చట్టసభల్లో ఉండి అర్థవంతంగా చర్చలు జరిపి ప్రజల అభివృద్ధికి మంచి చట్టాలు చేసే స్థానంలో వీరి సేవలు వినియోగించుకొనే క్రమంలో శాసనమండలిలో గవర్నర్ కోటా రూపంలో నామినేటెడ్ అవకాశాన్ని రాజ్యాంగం కల్పించింది. కాని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 20ఏండ్లకుపైగా శిరోముండనం కేసులో ముద్దాయిగా ఉన్న తోట త్రిమూర్తులుకు ఎం.ఎల్.సి. పదవి ఇవ్వడమంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేయడమే. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడూ విలువలు, విశ్వసనీయత గురించే చెబుతూ ఉంటారు. మరి ఎందుకు ముద్దాయి తోట త్రిమూర్తులు విషయంలో విలువలు, విశ్వసనీయతకు పాతర వేశారో తెలియదు. తోట త్రిమూర్తులు చంద్రబాబునాయుడు దగ్గర ఉన్నప్పుడు మిమ్మల్ని(జగన్) తిట్టాడు, ఇప్పుడు మీ(జగన్) దగ్గర ఉన్నందున చంద్రబాబునాయుడుని తిట్టుతున్నాడు. ఎంపిక చేసేటప్పుడు ఇట్లాంటివి అనేకం గుర్తుండి కూడా చేయడం చూస్తే ఇది రాజకీయంగా దిగజారుడుతనానికి నిదర్శనంగా పేర్కొనవచ్చు. కనీసం ఇప్పటికైనా ముఖ్యమంత్రి ప్రజల్లో వస్తున్న తీవ్రమైన వ్యతిరేకతను గుర్తించి ముద్దాయి తోట త్రిమూర్తులును ఎం.ఎల్.సి.పదవి నుంచి భర్తరఫ్ చేసి, మంచి విజ్ఞులను, నిష్ణాతులను, సేవాపరులను, ఆదర్శవంతులను ఎంపిక చేసి శాసనమండలికి హుందాతనాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాం. అయితే గత టీడీపీ ఇదే విధంగా చేసింది. మేము కూడా ఇదే విధంగా చేస్తామనే అభిప్రాయం ఉంటే, 2019 ఎన్నికల్లో టీడీపీ 23 సీట్లకు పరిమితం అయిందనే విషయాన్ని మరచి పోరాదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాం. ఇందులో పాల్గొన్నవారు:– రాష్ట్ర అధ్యక్షులు అంపావతిని గోవిందు, కదిరి నియోజకవర్గం కన్వీనర్ యాటగిరి ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.ఆర్.హరిప్రసాద్, కదిరి టౌన్ కమిటీ కో–కన్వీనర్ సి.ఆంజనేయులు, చంద్ర, నిజామోద్దీన్, నాగిరెడ్డిపల్లి రామచంద్ర, కుల్లాయప్ప, రామచంద్ర, నరసింహులు తదితరులు.

## కంచికచర్ల పోలీస్ స్టేషన్ లో ఫోక్సో కేసు నమోదు

కంచికచర్ల జూలై 07 (ప్రజాపాలన)దేశంలో రోజు రోజుకీమహిళలపైఅత్యాచారాలుపెరిగిపోతున్నాయి.పాలుదాగే పసిపిల్ల దగ్గర నుంచి కాటికి కాళ్లు చాపిన ముసలి వారిని కూడా వదలడం లేదు.తాజాగా ఓ ఘోరం వెలుగులోకి వచ్చింది.అభం శుభం తెలియని 14 ఏళ్ల బాలికను భయపెట్టి లోబరుచుకున్న ఒక కీ చకుడు ఆమెను గర్భవతిని చేశాడు.కాగా అతని కా రణంగా బాలిక ఇటీవల గర్భం దాల్చడం విషయం బ యటికి వచ్చింది.కంచికచర్ల పట్టణం ఇందిరా కాలనీ లో చిన్నతనంలోనే తల్లిదండ్రులు కోల్పోయిన బాలిక తన అమ్మమ్మ వద్దనుండి ఎనిమిదో తరగతి చదువు తుండగా అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న ఏళ్ళ శ్రీను అనే వ్యక్తి మైనర్ బాలిక పై కన్నేశాడు.బాలిక ఒం టరిగా ఉన్న సమయంలో మాయమాటలు చెప్పిలొం గదీసుకున్నాడు ఈ క్రమంలో బాలిక ప్రవర్తనలో వచ్చి న మార్పులను గమనించిన అమ్మమ్మ ఆమెను ఆసు పత్రికి తీసుకెళ్లి డాక్టర్లకు చూపించింది. అక్కడ పరీ క్ష ల అనంతరం బాలిక గర్భవతి అని తేలింది. దీంతో ఈ విషయంపై మంగళవారం కంచికచర్ల పోలీస్ స్టే షన్‌లో ఫిర్యాదు చేసింది. తాను లేని సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు బాలికపై శివ అఘాయి త్యానికి పాల్పడేవాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యా దులో పేర్కొంది. డి ఎస్ పి జి నాగేశ్వరరెడ్డి మాట్లాడు తూ బాలిక అమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితు డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతనిపై లైం గిక నేరాల నుంచి పిల్లల రక్షణ (పోక్సో) చట్టం కింద కేసు నమోదు చేశామని నిందితుని రిమాండ్ పంప టం జరిగిందని తెలిపారు.

## ఆగని మద్యం అక్రమ రవాణా



కంచికచర్లజులై7ప్రజాపాలన:కంచికచర్ల మండలం పరిటాల చెక్పోస్ట్ వద్ద అనుమానాస్పదంగా వెళ్తున్న అశోక్ లేలాండ్ గూడ్స్ ట్రాలీ ఆటోను తనిఖీ చేసిన పోలీసులు ఆటో అడుగు భాగంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఇనుప బాక్స్ లో 134 మద్యం సీసాలు కను గొన్నారు. ఎవరికీ అనుమానం రాకుండా ఆటో అడు గు భాగంలో ప్రత్యేకమైన బాక్స్ ని ఏర్పాటు చేసి మ ద్యం అక్రమ రవాణా కు పాల్పడుతున్నట్లు పోలీసు లు గుర్తించారు. తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట నుం డి గుంటూరు కు అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న ట్లు పోలీసులు గుర్తించారు. పట్టుబడిన డ్రైవర్ తో పాటు మద్యం సీసాలు కంచికచర్ల పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చే స్తున్నట్లు ఎస్ఐ రంగనాథ్ తెలిపారు.

# ఎన్టీ.రామారావు విగ్రహానికి అవమానం

### ఎన్టీరామారావు విగ్రహం చేయి విరగకొట్టిన గుర్తు తెలియ ని వ్యక్తులు




కంచికచర్లజులై8ప్రజాపాలన:కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో ఎన్టీరామారావు విగ్రహం చేయి గుర్తు తెలియని వ్యక్తులు విరగకొట్టినఘటన వెలు గులోనికి వచ్చింది.సంఘటన స్థలాన్ని స్థానిక తెదేపా నేతలు మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావుతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూవైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మా నా యకులను కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టడం చంపడం చేస్తున్నారన్నారు.మొదట్లోనే వారి మీద కే సులు పెట్టి ఉంటే పరిస్థితి ఇంత దూరం వచ్చేదాన్నా రుతెదేపా పార్లమెంట్ సభ్యుడు శిలాఫలకం ఉంటే ఆ పార్లమెంట్ సభ్యుడు పేరుకు రంగు వేశారు.నందిగా మ జెండా దిమ్మ పగలగొట్టిన వారి ఎంత మంది పైన కేసులు పెట్టారు వారి పై ఏమి చర్యలు తీసుకున్నారు.ఇవాళ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి రాజాప్రసాదం నుంచి బయటకురాడనివిమర్శించారు.మీ చేతిలో 28 మంది ఎంపీలు ఉండి ఉపయోగం ఏమిటనిప్రశ్నించారు.నారుమళ్లు నీళ్లు ఇవ్వలేరు కానీ విగ్రహాలు మాత్రం పగలగొడతారనిఎద్దేవచేశారుఎన్టీ. రామారావు విగ్రహంపైచేయి వేసి వాడిపై వెంటనే చ ర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా వేమూరి ప్రసాద్ (షావుకారు) సంస్కరణ సభ



ఘంటశాల, ప్రజాపాలన: ముత్యాలమ్మతల్లి ఆలయ ట్రస్టీ, వై.సి.పి. గ్రామపార్టీ నాయకులు స్వర్గీయ వేమూరి ప్రసాద్ (షావుకారు) సంస్కరణ సభ మండల కేంద్రమైన ఘంటశాలలో విశేశ్వర కళ్యాణ మండపంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావ్ మాట్లాడుతూ వేమూరి ప్రసాద్ ఆహర్నిషలు పార్టీకోసం పనిచేశాడనీ, ఆయన కుటుంభానికి పార్టీ ఎప్పుడూ అండదండగా ఉంటుందన్నారు. ఆయన మరణం ఆయన కుటుంభానికి, పార్టీకీ, గ్రామానికి తీరని లోటనీ ఆయన అన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలదండ వేసి నాయకులు, గ్రామప్రముఖులు నివాళులు అర్పించారు. ఈ సంస్కరణ సభలో లంకపల్లి పి.ఏ.సి.యస్. అధ్యక్షులు సిద్దినేని రాంప్రసాద్, ఘంటశాల పి.ఏ.సి.యస్. అధ్యక్షులు వేమూరి రత్నశేఖర్, మాజీ ఉపసర్పంచ్ గొర్రెపాటి గోపాలకృష్ణ, ఘంటశాల మాజీ పి.ఏ.సి.యస్. అధ్యక్షులు దోనేపూడి వీరరాఘవేంద్రరావు, దేవరకోట పాల ప్రెసిడెంట్ వేమూరి రత్నగిరిరావు, తాడేపల్లి మాజీ సర్పంచ్ దండమూడి శివనాగేశ్వరరావు, ఎండకుదురు సర్పంచ్ ముళ్ళపూడి పట్టాభి రామారావు, వై.సి.పి. నాయకులు గళ్ళా గిరీష్‌నాయుడు, సికినం బాలాజీ, తదితర నాయకులు పాల్గొన్నారు.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై ఫూలే జై భీమ్ జై బహుజన జై భారత్

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 08, జులై 2021

# జమ్మూ కాశ్మీర్‌లో మోడీ-షా గేమ్ ప్లాన్

పునర్విభజన ప్రక్రియ ద్వారా జమ్మూ, కాశ్మీరు లోయల మధ్య మత విభజనను పెంచాలని బిజెపి భావిస్తోంది. అదే సమయంలో, లోయలో ప్రధాన ప్రాంతీయ పార్టీలను దెబ్బ తీయడానికి ప్రయత్నించడంలో, కొత్త సహకార శక్తులను సృష్టించుకోవడంలో కేంద్రం, బిజెపి బిజీగా మారతాయి. సమావేశం అనంతరం ప్రధాని ట్వీట్ చేస్తూ, "జమ్మూ కాశ్మీర్ అభివృద్ధి పథానికి మరింత ఊతమిచ్చేలా, అక్కడ ఎన్నికైన ప్రభుత్వం ఏర్పడేలా, త్వరగా ఎన్నికలు జరిగేందుకు వీలుగా పునర్విభజన జరగాల్సి వుంది." అని పేర్కొన్నారు. ఎన్నికైన ప్రభుత్వం అంటే ఢిల్లీలో మాదిరిగానా లేక పుదుచ్చేరిలో మాదిరిగానా ? తమ హిందూత్వ సిద్ధాంతాలకు అనుగుణంగా జమ్మూ కాశ్మీర్ ముఖ్య స్వభావాన్ని మార్చాలన్న ఆకాంక్షను నెరవేర్చుకోవాలన్న కృతనిశ్చయంతో మోడీ-షా ద్వయం వున్నారు. జమ్మూ కాశ్మీర్‌కి చెందిన 14 రాజకీయ పార్టీల సమావేశాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఏర్పాటు చేయడం అసాధారణ చర్యగా కనిపిస్తోంది. రాజ్యాంగం లోని 370వ అధికరణం కింద జమ్మూ కాశ్మీర్‌కు కల్పించిన ప్రత్యేక ప్రతిపత్తిని పూర్తిగా రద్దు చేస్తూ 2019 ఆగస్టు 5న మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పైగా రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. ప్రధాన రాజకీయ పార్టీల నేతలను నిర్బంధించడం ద్వారా, అవినీతిపరులుగా, జాతి వ్యతిరేకులుగా ముద్ర వేయడం ద్వారా వారిని అప్రతిష్ట పాల్జేయడానికి అవిశ్రాంతంగా ప్రయత్నాలు చేసింది. వారి రాజకీయ కార్యకలాపాలను దెబ్బకొట్టడానికి చేయాల్సిన ప్రతి ప్రయత్నం చేశారు. ఇంత జరిగినా, గుప్కర్ అలయన్స్‌గా చిరపరిచితమైన పీపుల్స్ అలయన్స్ ఫర్ గుప్కర్ డిక్లరేషన్ లోని పార్టీలైన నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీలు మోడీ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనాలని నిర్ణయించాయి. జమ్మూ కాశ్మీర్‌లో రాజకీయ క్రమానికి సంబంధించి తాము చొరవ (అనిశ్చితితో కూడిన) చూపితే అందుకు రాజకీయ పార్టీలు స్పందించలేదని ప్రధాని, హోం మంత్రి సాకులు చెప్పకుండా వుండేలా వారు సమావేశంలో పాల్గొన్నారు. ఎలాంటి ఫలితం వెలువడకుండా జూన్ 24న సమావేశం ముగిసింది. అయితే, ఇటువంటి సమావేశం యొక్క స్వభావం, ప్రయోజనానికి సంబంధించి అన్ని రకాల వదంతులను ఇది లేవనెత్తింది. జమ్మూ కాశ్మీర్‌లో రాజకీయ క్రమం ప్రతిష్టంభించినందున అక్కడ ప్రభుత్వం చేపట్టిన కార్యాచరణను మార్చేందుకు నరేంద్ర మోడీపై ఒత్తిడి వచ్చిందని, అందువల్లే బిజెపి ఎవరినైతే నిరసించిందో, అణచివేసిందో వారితోనే రాజకీయ క్రమాన్ని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలంటూ ఆయనపై ఒత్తిడి పెరిగిందని కొంతమంది వ్యాఖ్యాతలు పేర్కొన్నారు. అయితే అటువంటి వాదనను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే తోసిపుచ్చాలి. తమ హిందూత్వ విశ్వాసాలకు అనుగుణంగా జమ్మూ కాశ్మీర్ ముఖ్య స్వభావాన్ని మార్చాలన్న తమ తపనను నెరవేర్చుకునేందుకు మోడీ-షా ద్వయం నిర్ణయించారు. మరో ఆలోచనా ధోరణి, ఈ చర్య వెనుక గల భౌగోళిక-రాజకీయ పరిశీలనలను ప్రస్తావిస్తోంది. ఆఫ్ఘనిస్తాన్‌లో పరిణామాలు చూసినట్లైతే తాలిబన్ రెచ్చిపోతోంది. తేటతెల్లమవుతున్న పరిస్థితుల్లో పాకిస్తాన్ కీలక పాత్ర కూడా ఒక ప్రధాన కారణంగా వుంది. పైగా, సెప్టెంబరులో ఆఫ్ఘనిస్తాన్ నుండి బలగాల ఉపసంహరణను పూర్తి చేయాల్సి వున్న అమెరికా...కాశ్మీర్‌లో రగులుతున్న వివాదంతో ఇప్పటికే సంక్లిష్టంగా వున్న పరిస్థితిని దెబ్బ తినకుండా చూసేలా చర్యలు తీసుకుంటుందని భావించబడుతోంది. ఆఫ్ఘనిస్తాన్ - పాకిస్తాన్ పరిణామాలు కచ్చితంగా భారత్‌కు ఆందోళన కలిగించేవే. కానీ, జమ్మూ కాశ్మీర్‌లో మోడీ ప్రస్తుత వైఖరికి ఇటువంటి విదేశీ అంశాలను ఒక కారణంగా పేర్కొనలేం. మోడీ ప్రభుత్వం, బిజెపి సంకుచిత ఎజెండా నుండే ఈ సమావేశం రూపొందించింది. జమ్మూ కాశ్మీర్ గుర్తింపును మార్చడానికి, స్వయంప్రతిపత్తిని నిర్మూలించడానికి ఉద్దేశించిన సైద్ధాంతిక, రాజకీయ ప్రాజెక్టును మరింత బలోపేతం చేయడంపై గల ఆందోళనతోనే ఇదంతా చేస్తున్నారు. జమ్మూ కాశ్మీర్‌ను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించడం కూడా ఆచితూచి చాలా జాగ్రత్తగా, ఉద్దేశ్యపూర్వకంగా తీసుకున్న చర్యే. 370వ అధికరణను రద్దు చేయడంపై ఇప్పటివరకు ఎలాంటి జ్యుడీషియల్ పరిశీలనకు తావు లేకుండా చర్యలు తీసుకోవడం ద్వారా జనాభా నమూనాను మార్చడానికి మోడీ ప్రభుత్వం కింది స్థాయి నుండి కసరత్తు చేస్తోంది. ఇందుకోసమే కొత్త చట్టాలను ప్రవేశపెట్టడం, రాష్ట్రం వెలుపల వారికి కూడా ఇక్కడ భూమి, ఇతర వనరులకు అవకాశం కల్పించడం వంటి చర్యలు తీసుకుంది. ఇక రాజకీయ రంగానికి వస్తే, కేంద్ర పాలిత ప్రాంతం కింద అసెంబ్లీకి కొత్త నియోజకవర్గాల విభజన కోసం పునర్విభజన కమిషన్‌ను ఏర్పాటు చేసింది. పాత జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో మొత్తంగా 87స్థానాలు వుండేవి, ఇందులో కాశ్మీరు లోయలో 46, జమ్మూలో 37, లడఖ్‌లో నాలుగు వుండేవి. పాకిస్తాన్ ఆక్రమిత ప్రాంతంలో 20 సీట్లు వుండేవి. ఇప్పుడు కొత్త అసెంబ్లీకి 94 సీట్లు వుంటాయి. అంటే గత అసెంబ్లీ కన్నా ఏడు సీట్లు ఎక్కువ. పునర్విభజన కింద జమ్మూ ప్రాంతంలో సీట్ల సంఖ్యను పెంచుతారని భావిస్తున్నారు. ఇందులో ఎస్‌సి, ఎస్‌టి రిజర్వ్‌డ్ సీట్లు కూడా వుంటాయి. అసెంబ్లీలో కాశ్మీరు లోయ ప్రాధాన్యతను తగ్గించడమే ఇక్కడ ఉద్దేశ్యం. జమ్మూలో బిజెపి ఆధిపత్యానికి హామీ కల్పించేలా సరిహద్దుల్లో మార్పులు వుంటాయి. భవిష్యత్‌లో బిజెపి పాత్ర, భాగస్వామ్యం లేనిదే జమ్మూలో ఏ ప్రభుత్వం వుండలేకపోవడమే అసలు లక్ష్యం. పునర్విభజన ప్రక్రియ ద్వారా జమ్మూ, కాశ్మీరు లోయల మధ్య మత విభజనను పెంచాలని బిజెపి భావిస్తోంది. అదే సమయంలో, లోయలో ప్రధాన ప్రాంతీయ పార్టీలను దెబ్బ తీయడానికి ప్రయత్నించడంలో, కొత్త సహకార శక్తులను సృష్టించుకోవడంలో కేంద్రం, బిజెపి బిజీగా మారతాయి. జూన్ 24 నాటి సమావేశంలో, దిశా నిర్దేశం చాలా స్పష్టమైంది. ముందుగా పునర్విభజన తప్పనిసరి, దీనికి అన్ని పార్టీలు సహకరించాలి, దాన్ని చట్టబద్ధం చేయాలి. ఆ తర్వాత, ఎన్నికలు అటుపై సముచితమైన సమయంలో రాష్ట్ర ప్రతిపత్తి. సమావేశం అనంతరం ప్రధాని ట్వీట్ చేస్తూ, "జమ్మూ కాశ్మీర్ అభివృద్ధి పథానికి మరింత ఊతమిచ్చేలా, అక్కడ ఎన్నికైన ప్రభుత్వం ఏర్పడేలా, త్వరగా ఎన్నికలు జరిగేందుకు వీలుగా పునర్విభజన జరగాల్సి వుంది." అని పేర్కొన్నారు. ఎన్నికైన ప్రభుత్వం అంటే ఢిల్లీలో మాదిరిగానా లేక పుదుచ్చేరిలో మాదిరిగానా? అమిత్ షా కూడా ఇదే వరుస క్రమాన్ని పేర్కొంటూ ట్వీట్ చేశారు. "పార్లమెంట్‌లో వాగ్దానం చేసిన విధంగా రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించడంలో పునర్విభజన ప్రక్రియ, శాంతియుతంగా ఎన్నికల నిర్వహణ అనేవి కీలక మైలురాళ్ళు" అని వ్యాఖ్యానించారు. అయితే ఏ తరహా రాష్ట్ర ప్రతిపత్తి ఇస్తారనేది సమావేశంలో గానీ వెలుపల గానీ స్పష్టం చేయలేదు. లడఖ్‌ను కూడా చేర్చి ఐక్య జమ్మూ కాశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర ప్రతిపత్తి వుంటుందా? లేక కుదించబడిన, లెఫ్టినెంట్ గవర్నర్ ఆకాంక్షలకు అనుగుణంగా పాలించే ఢిల్లీ రాష్ట్రం మాదిరిగా జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం వుంటుందా? ఢిల్లీలో సమావేశం, దాని ఫలితం విలువను కాశ్మీరు లోయ ప్రజలు బాగా అర్ధం చేసుకున్నారు. నిరాశ, అసహనంలో వున్న కాశ్మీరీలకు, ఢిల్లీకి మధ్య గల అంతరాన్ని ఈ సమావేశం మరింత పెంచింది. చివరగా, కాశ్మీరీల ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడం ద్వారా, బలవంతపు చర్యల ద్వారా మాత్రమే కేంద్రం కాశ్మీర్‌ను పాలించగలుగుతుందనడంలో సందేహం లేదు.

# బావిలో నీళ్లు ( కథ )

అక్బర్ ఆస్థానంలో బీర్బల్ అనే మంత్రి ఉండేవాడు. ఆయన ఏ సమస్యనైనా తన తెలివితేటలతో సులువుగా పరిష్కరించేవాడు.

ఆ రాజ్యంలో ఒక జమీందారు వున్నాడు. అతను రైతుకి ఒక బావి అమ్మాడు. ఆ రైతు బావిలో నీళ్లు తోడుకోవడానికి వెళ్ళాడు. అప్పుడు జమీందారు రైతుని ఆపాడు. " నేను నీకు బావిని అమ్మాను కానీ, అందులోని నీళ్లు అమ్మలేదు. అవి నావి. ఆ నీళ్లు కావాలంటే తగిన ధనం ఇచ్చి తోడుకో !" అన్నాడు.

రైతుకి కోపం వచ్చింది. వారిద్దరి మధ్య గొడవ మొదలైంది. న్యాయం కోసం అక్బర్ ఆస్థానానికి వెళ్ళారు. అక్బర్ వారు చెప్పినదంతా విని బీర్బల్ వైపు చూసాడు. సమస్యను పరిష్కరించమన్నాడు.

బీర్బల్ కొద్దిసేపు ఆలోచించాడు. జమీందారు వైపు చూసి ఇలా అన్నాడు.

" సరే నువ్వు బావి ఒక్కటే అమ్మావు, నీళ్లు అమ్మలేదు కదా !" జమీందారు సంతోషంగా " అవును " అన్నాడు. బీర్బల్ అడిగాడు " బావి రైతుదేనా ?

" జమీందారు " అవును " అన్నాడు.

" సరే, రైతు బావిలో నీ నీళ్లు వున్నాయి. వెంటనే బావిలోని నీళ్లన్నీ తోడుకొని వెళ్ళిపో లేదా నీళ్లు పెట్టుకున్నందుకు రైతుకు అద్దె చెల్లించు " అని తీర్మానించాడు.

జమీందారు ముఖం పాలిపోయింది. చేసిన తప్పుకు తలదించుకున్నాడు. రైతుని మోసం చేయాలనుకున్నందుకు తనను క్షమించమని అక్బర్ పాదుషాని వేడుకున్నాడు. రైతు సంతోషించాడు. అక్బర్ బీర్బల్ ని అభినందించాడు.

**డాక్టర్ మోదుగుల సుబ్బారావు**

# చదువుల పువ్వులు

అవమానాల మొక్కకు  
"చదువు" ల అంటు కడితే  
పూలే, అంబెడ్కర్ పూలై పూశారు  
దేశ దిగంతాలకు  
దార్శనికతను చాటుతూ  
పరిమళాలను వెదజల్లారు  
వెక్కిరించిన  
మురికివాడ బ్రతుకులను  
చదువుతో కడిగివేశారు  
ఆరోవేలై మొలిచిన  
అంటరానితనానికి  
అంటకత్తెర వేశారు  
సామాజిక విప్లవానికి  
కులవ్యవస్థే అడ్డమని  
తెలియజెప్పారు  
ప్రతిభను గుర్తించాలన్నారు  
ఆలయం అందరిదన్నారు  
అందరూ సమానమన్నారు  
న్యాయత్రాసులో  
పేదలు, ధనికులు సమానమన్నారు  
రాజ్యాంగ వటవృక్షానికి  
మూల విత్తుగ మట్టిని కౌగి లించి  
దేశాన్ని చల్లగా చేశారు  
వీరు రాలిపోయి ఏళ్ళు గడిచినా  
సమానత్వ సిద్ధాంతాలనీరై ఇంకిపోయి  
ఇంటికో "చదువు" మొక్కై మొలిచారు

**డాక్టర్ మోదుగుల సుబ్బారావు**  
**తెలుగు సంస్కృత భాషోపాధ్యాయుడు,**  
**ప్రకాశం జిల్లా, ఫోన్ : 94928 41257.**

# ఓటు బ్యాంకుల వంచనా శిల్పం

మనరాజకీయవేత్తలు చెలాయించే అధికారాలకు అవధులు లేవు. అయితే మన జీవితాలలో సువ్యవస్థిత మార్పులకు అవి ఏమైనా దోహదం చేస్తున్నాయా? చేయడం లేదన్నది ఎవరూ ఎవరికీ ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేని సమాధానం. మన సమాజంలో, దేనినైనా సరే తమ ప్రయోజనాలకు ఉపయోగించుకోగల సామర్థ్యం ఉన్న వ్యక్తులు రాజకీయవేత్తలే. పంచాయత్ నుంచి పార్లమెంటు వరకు వారిని ఎన్నుకునే ప్రజలకు శూన్య హస్తాలు, శుష్కవాగ్దానాలే దక్కుతున్నాయి! మన సమాజంలోని సకల సామాజికవర్గాలు, ముఖ్యంగా అణగారిన సమూహాల సంక్షేమం, అభ్యున్నతి విషయమై ఒక మహాదార్శనికుని ఆలోచనలనే తీసుకోండి. బాబాసాహెబ్ అంబేడ్కర్ గురించి నేను ప్రస్తావిస్తున్నాను. ఆయన ప్రతి ఆలోచనా సమానత్వం, విమోచన చుట్టే పరిభ్రమించింది. శతాబ్దాల వెనుకబాటుతనం నుంచి బడుగుప్రజలకు విముక్తి, ఎటువంటి మినహాయింపులు లేకుండా అందరికీ సమానావకాశాలు సమకూరడం ద్వారానే దేశం అభివృద్ధి చెంది సంపద్వంతమవుతుందని భారత రాజ్యాంగ నిర్మాత భావించారు. మరి ఆయన ఆలోచనలను మన రాజకీయవేత్తలు తమ స్వీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎలా మార్చుకున్నారో చూడండి. సామాజికంగా అట్టడుగువర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించాలని అంబేడ్కర్ నిర్దేశించారు. సమాజంలో తమకు ఎదురవుతున్న వివక్షను అధిగమించి ప్రతి ఒక్కరితో సమానంగా, హుందాతో సహజీవనం చేయగలిగేందుకు బలహీనవర్గాల వారికి రిజర్వేషన్లు అవసరమని ఆయన గట్టిగా విశ్వసించారు. విద్యావంతులై ఆర్థిక స్వావలంబన సాధించిన బడుగులు ఉన్నత వర్గాల వారితో కలిసి సమాజ సమష్టి సంక్షేమానికి తోడ్పడుతారని భావించారు. ఆత్మవిశ్వాసంతో జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారని ఆయన ఆశించారు. సకల దురన్యాయాల నుంచి బయటపడి జాతి నిర్మాణంలో పాలు పంచుకుంటున్న 'కింది స్థాయి' వారిని ఉన్నతవర్గాల వారు తమ సహ, సమాన పౌరులుగా అంగీకరించి , గౌరవించడం మినహా గత్యంతరం లేని పరిస్థితులు విలసిల్లుతాయని ఆయన భావించారు. అయితే స్వతంత్ర భారతదేశంలో రాజకీయవేత్తలు మొదటి నుంచీ రిజర్వేషన్ల అంశాన్ని తమ స్వీయ కోణం నుంచే చూశారు. తమకు ఓటుబ్యాంకులను సృష్టించే విధంగా మాత్రమే రిజర్వేషన్లను అమలుపరిచేందుకు వారు శ్రద్ధ చూపారు. బడుగువర్గాల వారి జీవితాలలో నిజమైన అభ్యున్నతి జరిగితే తమకు ఓటుబ్యాంకులు లేకుండా పోతాయని వారు భయపడ్డారు. దళితులకు విద్యారంగంలో రిజర్వేషన్లు కల్పించారు. అయితే ఉత్కృష్ట బోధనాప్రమాణాలు, నవీన సదుపాయాలు గల పాఠశాలలను నెలకొల్పి అభివృద్ధిపరచడాన్ని అలక్ష్యం చేశారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే చదవడం అనేది దళితులకు అనివార్యమై పోయింది. ఈ పాఠశాలలను సరైన విధంగా నిర్వహించడంపై ఎవరూ శ్రద్ధ చూపలేదు. అయినా ప్రతిభావంతులైన అతి కొద్దిమంది మంది దళితబాలలు ప్రభుత్వ పాఠశాలల ద్వారానే ఉన్నతస్థితికి చేరుకోగలిగారు. అత్యధిక దళితబాలల జీవితాలలో మౌలికమార్పులకు ప్రభుత్వ పాఠశాలలతో దోహదం జరగలేదు. అయితేనేం రిజర్వేషన్ల పేరుతో దేశ జనాభాలో 15శాతం మందిని తమ ఓటుబ్యాంకుగా చేసుకోవడంలో రాజకీయవేత్తలు సఫలమయ్యారు. అగ్రకులాలు, సంపన్న కుటుంబాల బాలలు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం చేయవలసిన అవసరం లేదు. ఆ పాఠశాలలోని వాస్తవ పరిస్థితుల గురించి తెలుసుకోవలసిన అవసరం వారికి లేదు. వారి కోసమే ప్రత్యేకంగా పబ్లిక్ స్కూల్స్, ఇంకా అటువంటి ప్రైవేట్ పాఠశాలలు ఎన్నో ఉన్నాయి. నేను విద్యాభ్యాసం చేసిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రతి తరగతిలోనూ ఒకటి రెండు సీట్లు బడుగువర్గాల వారికి రిజర్వ్ చేస్తారు. ఆ విద్యార్థులకు ఉచిత భోజన వసతులు కల్పిస్తారు. అయితే కాయకష్టమే జీవనాధారంగా గల తల్లిదండ్రులను చూస్తున్న ఆ పేద బాలలు తమ భావిజీవితాలను కూడా అదేరీతిలో ఊహించుకోవడం కద్దు. ఆ జీవనానికే వారు సిద్ధమవుతారు. విద్యావ్యాసంగాలు వారికి కొత్త. మరి ప్రభుత్వ ఉదారతతో పాఠశాలల్లో చేరిన ఆ బాలలు చదువుపై చూపవలసిన శ్రద్ధ చూపకపోవడం కద్దు. చాలామంది విద్యాభ్యాసాన్ని మధ్యలోనే ఆపి వేయడం కూడా ఒక సాధారణ పరిణామంగా మారింది. అటువంటి బాలలు విద్యాభ్యాసాన్ని కొనసాగించేలా చూడడం ప్రభుత్వ నైతికబాధ్యత. అవును, అది పాలకుల విధ్యుక్తధర్మం. అయితే అధికారంలో ఉన్న ప్రభుత్వంగానీ, రాజకీయవేత్తలు గానీ ఈ విషయమై ఎందుకు శ్రద్ధ చూపుతారు? ఆ అవసరం వారికి లేదు. బడుగువర్గాల వారికి రాజ్యాంగం నిర్దేశించిన విధంగా రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. ఆ విద్యావాతావరణంలో ఆ బాలలు పూర్తిగా నిమగ్నమయ్యేలా చేయడంపై వారు నిర్లిప్తంగా వ్యవహరిస్తారు. ఆ విద్యాసంస్థలను ఉన్నత ప్రమాణాలతో నడిపేందుకు వారు కించిత్ శ్రద్ధ కూడా చూపరు. ఫలితంగా బడి మధ్యలోనే మానివేసి కూలీపనులకు వెళ్ళే బాలల సంఖ్య గణనీయంగా ఉండడంలో ఆశ్చర్యమేముంది? వెనుకబడినకులాల వారికి కల్పించిన రిజర్వేషన్ల విషయాన్ని చూద్దాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ జాబితాలో 92 కులాలు ఉండేవి. ఆ తరువాత వీటి సంఖ్యను క్రమంగా 138కి పెంచారు. జాబితాలోని తొలి 92 కులాల జీవనస్థితిగతుల విషయమై ఎలాంటి అధ్యయనాలు నిర్వహించలేదు. ఓట్ల సంఖ్యను పెంచేందుకు బీసీ జాబితాలోని కులాల సంఖ్యను పెంచుతూ పోయారు. ఇటువంటి చర్యలు మన రాజకీయవ్యవస్థ పరిమితులను తెలియజేస్తున్నాయి. ప్రతి దళిత కుటుంబానికీ మూడు ఎకరాల భూమిని పంపిణీ చేస్తామని ఉద్యమ కాలంలోనే కేసీఆర్ హామీ ఇచ్చారు. దళితుల జీవనస్థితిగతులను మెరుగుపరిచేందుకు వారికి భూవసతి కల్పించాలని బాబాసాహెబ్ అంబేడ్కర్ ఏనాడో సూచించారు. అది సత్సంకల్పంతో చేసిన సూచన. మరి నేటి రాజకీయ వేత్త తన ఓటు బ్యాంకులను పెంపొందించుకునేందుకే భూముల పంపిణీపై హామీ ఇస్తున్నాడు. అంటే బాబా సాహెబ్ సూచనను పాక్షికంగా మాత్రమే అమలుపరుస్తున్నాడు. అభివృద్ధి నిమిత్తమే భూ పంపిణీ జరగాలని అంబేడ్కర్ స్పష్టంగా చెప్పారు. ఆ సూచనను అమలుపరచడంలో చిత్తశుద్ధి ఉంటే ఒకేచోట 30మంది దళితులకు 100 ఎకరాలు సమష్టిగా సమకూర్చేందుకు శ్రద్ధ చూపాలి. సహకార సేద్యానికి అవసరమైన సదుపాయాలను కల్పించాలి. ఆ కుటుంబాలు ఆర్థికంగా నిల దొక్కుకునేవరకు అన్నివిధాల అండదండల నందించాలి. ఆర్థికభద్రత సమకూరి, స్వయంసమృద్ధి సాధించిన అనంతరం అందుకు దోహదం చేసిన భూములను విక్రయించే ఆలోచనను ఏ దళితుడూ చేయడు.



# ఆన్లైన్ తరగతుల నిర్వహణ సమయం పై పర్యవేక్షణ ఏది?

ఇటీవలి కాలంలో తెలంగాణ ప్రభుత్వం ఆన్లైన్ తరగతులకు సంభందించిన ఉత్తర్వులు జారీచేసింది. దీని ప్రకారం 1 నుంచి 12 వ తరగతి విద్యార్థులకు వారంలో ఐదు రోజులు మాత్రమే ఆన్లైన్ తరగతులు నిర్వహించాలి. నర్సరీ, యూకేజీ చిన్నారులకు రోజుకు 45 నిమిషాలు, 1 నుంచి 5 తరగతులకు గంటన్నర, 6 నుంచి 8 తరగతి విద్యార్థులకు రెండు గంటలు, 9, 10 తరగతులకు రోజుకు మూడు గంటలు మాత్రమే బోధించాలని విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అంతేగాక జూలై నెలాఖరు వరకు విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు బోధించాలని స్పష్టం చేసింది. కానీ క్షేత్ర స్థాయిలో ఈ నియమాలు పాటించడం లేదు. అదేవిధంగా కేంద్రప్రభుత్వ సిఫార్సుల ఆధారంగా ఎన్.సి.ఈ.ఆర్.టి రూపొందించిన ఆన్లైన్ తరగతులకు సంబంధించిన నియమాలు ఏవిధంగా ఉన్నాయంటే? ప్రిప్రైమరీ తల్లిదండ్రులతో సంభాషించడానికి మరియు వారికి మార్గనిర్దేశం చేయడానికి రోజుకి 30 నిమిషాల కంటే ఎక్కువ ఉండరాదు. 1 నుండి 8వ తరగతి వరకు ప్రాథమిక తరగతుల కోసం ఆన్ లైన్ తరగతులు నిర్వహించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు నిర్ణయించిన రోజులలో ఆన్ లైన్ ఎడ్యుకేషన్ 30 నుండి 45 నిమిషాల చొప్పున రెండు సెషన్లకు మించకూడదు. 9 నుండి 12వ తరగతి వరకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు నిర్ణయించిన రోజులలో 30 నుండి 45 నిమిషాల చొప్పున నాలుగు సెషన్లకు మించకుండా ఆన్ లైన్ ఎడ్యుకేషన్ చేపట్టవచ్చునని సిఫార్సు చేసింది. కానీ క్షేత్ర స్థాయిలో ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలు ఈ నియమాలను పాటించడం లేదు. ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు 4 నుంచి 5 గంటలు, హై స్కూల్ విద్యార్థులకు 6 నుంచి 8 గంటలు వరకు ఆన్లైన్ తరగతులు నిర్వహిస్తున్నారు. స్కూళ్ళు నిర్వహించే ఆన్లైన్ తరగతులపై ప్రభుత్వాలు ఎక్కడా పర్యవేక్షణ చేసినట్లు కనిపించడంలేదు. అందుచే విద్యార్థుల స్థాయికి మించి ఆన్లైన్ తరగతులు ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలు నిర్వహిస్తున్నాయి. కరోనా నేపథ్యంలో విద్యార్థులకు ఆన్లైన్ తరగతులు తప్పనిసరి అయ్యాయి కాబట్టి విద్యా సంస్థలు విద్యార్థులు ఆరోగ్యాన్ని, స్థాయిని దృష్టిలో ఉంచుకొని ఆన్లైన్ తరగతుల నిర్వహణ సమయాన్ని ఉంచాలి. కానీ విద్యార్థుల స్థాయికి మించి ఆన్లైన్ తరగతులు నిర్వహిస్తున్నారు. అందుచే విద్యార్థులలో చూపు, వినికిడి సమస్యలు వస్తాయి. మానసిక ఆరోగ్యం దెబ్బతిని భవిష్యత్తులో అనేక రకాల సమస్యలు ఎదుర్కోవల్సి ఉంటుంది. కాబట్టి ఇప్పటికయినా ప్రభుత్వాలు ఆన్లైన్ తరగతులకు సంబంధించి నియమ నిబంధనలు రూపొందించి వాటిని అన్నీ స్కూళ్ళు పాటించేలా చూడాలి. అన్ని స్కూళ్లకు సంబంధించి ఆన్లైన్ తరగతుల నిర్వహణ సమయాన్ని పర్యవేక్షించాలి.

**- వాసిలి సురేష్**  
**9494615360**

# గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలో అదామా ఆక్సిజన్ గ్యాస్ ప్లాంట్

- సౌత్ ఇండియాలో మొట్టమొదటి అదామా ఆక్సిజన్ గ్యాస్ ప్లాంట్
- గుడివాడ ప్రభుత్వాసుపత్రిలో నెలకొల్పుతున్నాం
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని
- వృద్ధుల కోసం ప్రత్యేకంగా గుడివాడ ప్రభుత్వాసుపత్రిలో జెరియాట్రిక్ వార్డు



గుడివాడ, జూలై 7: సౌత్ ఇండియాలో మొట్టమొదటి అదామా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన ఆక్సిజన్ గ్యాస్ ప్లాంట్ బుధవారం గుడివాడ ఏరియా ప్రభుత్వాసుపత్రికి చేరింది. రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) కృషి కారణంగానే అదామా కంపెనీ గుడివాడ ప్రభుత్వాసుపత్రికి ఆక్సిజన్ జనరేట్ ప్లాంట్ ను అందజేసేందుకు అంగీకరించింది. ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన ప్లాట్ ఫామ్ ను ఇప్పటికే సిద్ధం చేశారు. ఇంకా షెడ్ ను ఏర్పాటు చేయనున్నారు. మెగా ఇంజనీర్స్ సంస్థ ద్వారా ఆక్సిజన్ గ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన ప్లాట్‌ఫామ్, షెడ్డు నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ కోవిడ్ -19 దృష్ట్యా అదామా కంపెనీ రాష్ట్రంలో రెండు 10 ఎస్ఎం -3 ఆక్సిజన్ జనరేట్ ప్లాంట్లను ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. ఈ రెండింటిలో ఒక ప్లాంట్ ను గుడివాడకు కేటాయించాలని కోరగా అందుకు అదామా కంపెనీ అంగీకరిస్తూ ప్లాంట్‌ను ప్రభుత్వాసుపత్రికి పంపిందన్నారు. ఈ ఆక్సిజన్ గ్యాస్ ప్లాంట్ ద్వారా ప్రభుత్వాసుపత్రిలో నిరంతరాయంగా 300 బెడ్లకు ఆక్సిజను సరఫరా చేయవచ్చన్నారు. అలాగే సిలిండర్లను కూడా నింపుకుని అవసరమైన మేర ఆక్సిజన్‌ను అందుబాటులో ఉంచుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా గుడివాడ ప్రభుత్వాసుపత్లో రూ. 40 లక్షల వ్యయంతో ఆక్సిజన్ ప్లాంట్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు.. కాగా గుజరాత్ నుండి వచ్చిన టెక్నీషియన్లు క్రేన్ సాయంతో ఆక్సిజన్ ప్లాంట్ ను ప్లాట్ ఫామ్ పై ఏర్పాటు చేసి బిగిస్తున్నారని, రెండు, మూడు రోజుల్లో ఆయా పనులు పూర్తికానున్నాయని తెలిపారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో కోవిడ్ చికిత్స కోసం గుర్తించిన ఆసుపత్రులపై సీఎం జగన్మోహనరెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. మొత్తం 322 ఆసుపత్రుల్లో 4,592 ఐసీయూ బెడ్స్, 19,258 ఆక్సిజన్ బెడ్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. కోవిడ్ కేసుల సంఖ్య గణనీయంగా తగ్గుతున్నప్పటికీ అలసత్వంగా ఉండవద్దని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. రాష్ట్రంలోని 11 జిల్లాల్లో పాజిటివిటీ 5 శాతం కంటే తక్కువ ఉండడంతో కర్ఫ్యూను ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సడలించడం జరిగిందని మంత్రి కొడాలి నాని తెలిపారు.

కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలోని శ్రీమతి అన్నే పుష్పలీలావతి, శ్రీ అన్నే నరసింహారావు ఏరియా ప్రభుత్వాసుపత్రి ఆవరణలో వృద్ధుల కోసం ప్రత్యేకంగా జెరియాట్రిక్ వార్డును నిర్మిస్తున్నట్టు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. వృద్ధాప్యంలో వచ్చే అనేక సమస్యలను అధిగమించేందుకు అవసరమైన ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం నుండి రూ. 70 లక్షల నిధులను మంజూరు చేయించినట్టు తెలిపారు. ఈ జెరియాట్రిక్ వార్డు నిర్మాణానికి సంబంధించి ఎస్ఆర్ ఎడి ఫైస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టెండర్‌ను దక్కించుకుందని, ఈ ఏడాది జనవరి 30 వ తేదీన నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని చెప్పారు. కొంత మంది వృద్ధులు కనీసం ఆసుపత్రులకు కూడా వెళ్ళలేని పరిస్థితుల్లో దుర్భర జీవితాన్ని గడపాల్సి వస్తోందన్నారు. 60 ఏళ్ళు పైబడిన వృద్ధులు ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చినా గుడివాడ ప్రభుత్వాసుపత్రిలోని జెరియాట్రిక్ వార్డులో ఇన్ పేషెంట్ గా చేరి వైద్య సేవలు పొందేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలా చేరిన వారు పూర్తిగా కోలుకున్న తర్వాతే డిశ్చార్జ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ జెరియాట్రిక్ వార్డులో వృద్ధులకు అవసరమైన అన్ని వసతి సౌకర్యాలను కల్పిస్తామన్నారు. దాదాపు 10 బెడ్స్ అందుబాటులో ఉంటాయని, శారీరక, మానసిక, సామాజిక సమస్యలతో బాధపడుతున్న వారు వైద్యం పొందవచ్చన్నారు. వృద్ధాప్యాన్ని కూడా ఆరోగ్యవంతంగా గడిపేందుకు తనవంతు కృషి చేస్తున్నానని చెప్పారు. ఒక సర్వే ప్రకారం వృద్ధుల్లో దృష్టి లోపాలు 85 శాతం, కదలికల్లో సమస్యలు 40 శాతం, న్యూరలాజికల్ ఇబ్బందులు 19 శాతం, గుండె సంబంధిత సమస్యలు 17 శాతం, ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలు 16 శాతం, చర్మ సమస్యలు 13 శాతం, మానసిక సమస్యలు 9 శాతం, వినికిడి సంబంధిత ఇబ్బందులు 8 శాతం, పొట్టకు సంబంధించిన సమస్యలు 4 శాతం, సైక్రియాటిక్ సమస్యలు 9 శాతం ఉంటాయని తేలిందన్నారు. వీటన్నింటికీ జెరియాట్రిక్ వార్డులో సరైన వైద్యం అందించవచ్చని చెప్పారు. అలాగే వృద్ధుల్లో ఆందోళన, శారీరకంగా ఎదురయ్యే ఇబ్బందులు, నిద్రలేక పోవడం, ఆసక్తులు తగ్గడం, భారమయ్యామనే ఆలోచనలు, ఏకాగ్రత లోపించడం, ఆకలి లేకపోవడం వంటివి అనేక సమస్యలకు కూడా వైద్యులు సలహాలు, సూచనలను అందిస్తారని చెప్పారు. ఇదిలా ఉండగా త్వరలోనే జెరియాట్రిక్ వార్డు అందుబాటులోకి రానుందని తెలిపారు. నిర్మాణ పనులు చివరి దశకు చేరాయని చెప్పారు. గుడివాడ పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన వృద్ధులకు ఈ జెరియాట్రిక్ వార్డు ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి కొడాలి నాని అభిప్రాయపడ్డారు.

## రాకెం ఫార్మా కంపెనీ సెఫ్టీని తనిఖీ చేసిన జిల్లా ఫ్యాక్టరీ ఇన్స్ పెక్టర్ శ్రీమతి ఉషశ్రీ



జగ్గయ్యపేటజులై7ప్రజాపాలన:కాలుష్యం వెదజల్లిన, ప్రమాదాలు జరిగిన ప్రజలు కర్మాగారాలను అర్థం చేసుకొని నిలబెట్టుకునే బాధ్యతస్థానిక ప్రజలదే,జగ్గ య్యపేట మండలం ముక్త్యాల గ్రామంలో గల రాకెం ఫార్మా కెమికల్ లిమిటెడ్ కంపెనీని నిన్న జరిగిన ప్ర మాద సంఘటన, వాటి పూర్వపరాలను ,సేఫ్టీలను ప్రభుత్వ కర్మాగారాల శాఖ జిల్లా తనిఖీ ఇన్స్ పెక్టర్ శ్రీమతి ఉష శ్రీ పరిశీలించటం జరిగింది,పదే పదే రాకెం ఫార్మా యం.యన్.సి కంపెనీలో వృత్తి పరంలో ప్రమా ద సంఘటనలు జరుగుతున్నాయని,అధికారితో పాటు సంఘటనకి కారణమైన విషయాలను పరిశీలన విషయాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజే యుటకు అవకాశం కల్పించమనగా ఆమె అటువంటి అనుమతులివ్వడం కుదరదని స్థానిక పౌరునికి, మీడియా వారికి తెలియజేయడం జరిగింది,వచ్చిన అ ధికారి ఒకరే కారులో వెళ్ళి రెండు గంటల పాటు తని ఖీ చేసి కర్మాగారం బయటకు రావడం జరిగింది .మీ డియా ప్రతినిధులు అధికారి తనిఖీ వివరాలను అ డుగగా యం.యన్.సి లాంటి కర్మాగారాలు అనవసర మని,ప్రమాద సంఘటనలు తరచూ జరుగుతూ ప్రాణాలు కోల్పోవడం,ప్రమాదాలకు గురి కావడం దుర దృష్టకరమని ఆమె అన్నారు,ఉత్పత్తిలో వస్తున్న కెమి కల్ రూట్ కెనాల్ లో ఇబ్బందులు వల్ల నిన్న ప్రమాదం జరిగిందని,ప్రమాదానికి గురైన నలుగురిని కర్మాగారం వారే ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించి వైద్యం చేసారని,వారు ఇప్పుడు పర్వలేదని ఆమె అంటూ ముగ్గు రుని మాత్రమే పరిశీలించినట్లుగా ఫోటోలు ద్వారా తె లియజేసింది.మరొకరి పరిస్థితి విషమంగా ఉందని కొంతమంది అభి ప్రాయాని వ్యక్తం చేస్తున్నారు,రాకెం లో నలుగురు సేఫ్టీ అధికారులు కర్మాగారంలో పనిచేస్తున్నారని, ప్రమాదం జరిగినప్పుడు సామాజిక కా ర్య కర్తల ద్వారా మరియు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రమాద సంఘటనలు తెలియటం కంపెనీ వారి వై ఖరి పట్ల అసహనాని వ్యక్తం చేసింది,సేఫ్టీ పాటించే లోపాల వల్ల ప్రమాదాలు జరిగి ఇప్పటికే కొంతమంది చనిపోయారని,కొంతమంది క్షతగాత్రులైయ్యారని ప్రశ్న ని అడుగగా ఏమి జరిగిన కర్మాగారం అవస్యకతని ప్రజలు గుర్తించాలని ఆమె సమాధానం తెలియజే సిం ది,మండల స్థాయి అధికారులు ఎవరు ఎక్కడ కనబడలేదని ఆమె తెలియజేశారు. ఇప్పటి వరకు మరణిం చిన వారిలో డైలీ వేజ్ లో పని కల్పించి అర్హత లేని వారిని తక్కువ కూలితో ప్రమాదాల స్థలంలో పనిని చేయించడం నైపుణ్యం లేకపోవడం మూలానా కొంద రు ప్రాణాలను కోల్పోయారన్నగా ఆమె నోరు మెదప లేదు,ఇటువంటి కర్మాగారాల వల్ల స్థానికులకు ఉపాధి అవకాశాలుంటాయని ఆమెఅనగామంగళవారంగాయపడిన వారెవ్వరన్న ప్రశ్న కి ముగ్గురు ఇతర రా ష్ట్రాల వారని,ఒక్కరు మాత్రమే మన వారని ఆమె సమాధానంలోనే స్థానికులకు ఉపాధి అవకాశాలు చాల తక్కువ అని అర్థమౌతుంది.ఏది ఏమైనప్పటికి ఇటు వంటి మల్టీ నేషనల్ కంపెనీలను అధికారులు, నాయకులు వెనకేసుకొని రావడం మూలానే వైజాగ్ లాంటి బారి ప్రమాదాలకు ప్రభుత్వం మూల్యం చెల్లించక త ప్పలేదని,జగ్గయ్యపేట ప్రాంతం మరో వైజాగ్ లా మారకముందే రాకెం ఫార్మా కర్మాగారాని ఉన్నత,స్థానిక అధికారులు మరియు సామాజిక కార్యకర్తలు,స్థానిక ప్రజలతో ఒక్క కమిటీ వేసి వాస్తవాలను పరిశీలించి ప్రమాద సంఘటనలు తరచుగా జరగకుండా ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపడం మంచిదని,చేతులు కాలాకా ఆకులుపట్టుకునేదానిక న్న ముందు జాగ్రత్త వహిస్తే మంచిదని సామాజిక కా ర్యకర్తలు,పర్యావరణ ప్రేమికులు ప్రజలు కోరుకుం టున్నారు.

## జగ్గయ్యపేట పట్టణంలో ఆనందయ్య ఆయుర్వేద మందు పంపిణీ



జగ్గయ్యపేటజులై7ప్రజాపాలన:జగ్గయ్యపేట పట్టణం లో ఆనందయ్య ఆయుర్వేద మందును పంపిణీ చే యడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను తెలిపారు. బుధవారం పట్టణంలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయం వద్ద గల 12వ వార్డు సచివాలయం పరి ధిలోని వార్డు ప్రజలకు కోవిడ్ నివారణ కోసం ఆనంద య్య ఏర్పాటు చేసిన ఆయుర్వేద మందును వారి సతీమణి సామినేని విమలాభానుతో కలిసి పంపిణీ చేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఆనం దయ్య ఆయుర్వేద మందును పంపిణీ చేయడం జ రుగుతుందని ఉదయభాను తెలియజేశారు.

## నూతన తాసిల్దార్ గా డి.పద్మజా బాధ్యతలు స్వీకరణ




పెనుగంచిప్రోలు7జు లై(ప్రజాపాలన) పెనుగంచిప్రోలు మండల నూతన తాసిల్దార్ గాడి.పద్మజా పదవి బా ధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా తాసిల్దార్ కా ర్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్, ఆర్య, వీఆర్వోలు, వీఆర్ఏలు, సచివాలయ సర్వేయర్లు తాసిల్దార్ కి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

## ముగిసిన ఆలయ భూముల కౌలు వేలం పాట:ఆలయ ఈవో జి.నరసింహామూర్తి



ప్రజాపాలన ::పిట్టలవానిపాలెం: మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ లింగోద్భవ స్వామి వారి దేవస్థానంకు చెందిన పొన్నూరు మండలం ఉప్పరపాలెం గ్రామంలో ఉన్న యం.9.95 సెంట్ల మాగాణి భూములకు బుధవారం కౌలు వేలం పాట నిర్వహించామని ఆలయ ఈవో జి.నరసింహామూర్తి తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పొన్నూరు మండలం వల్లభరావుపాలెం గ్రామంలోని శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన వేలం పాటలో 17 మంది హాజరై 11 మంది ప్రధమ ధరావత్ చెల్లించి పాటలో పాల్గొన్నారని చెప్పారు.దేవదాయ శాఖ బాపట్ల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎస్.కుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన పాటలో గతంలో రూ.1,47,000 ఉండగా ప్రస్తుతం కౌలుకు నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా రూ.20,000 పెరిగి రూ.1,67,000 ఆదాయం సమకూర్చినట్లు చెప్పారు.ఈ వేలం పాట కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది కే.శ్రీనివాసరావు, ఎన్.శ్రీనివాసరావు, పి. విష్ణువర్ధన్, ఆలయ పూజారి పోగుల కుమార శర్మ పాల్గొన్నారు.

## నేడు వైఎస్సార్ 72 వ జయంతి కార్యక్రమం:వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ షేక్ బాజీ



ప్రజాపాలన :పిట్టలవానిపాలెం : దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 72 వ జయంతిని పురస్కరించుకొని గురువారం ఉదయం 9.30 గంటలకు పిట్టలవానిపాలెం సెంటర్ ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కొన రఘుపతి తనయుడు కొన నిఖిల్ పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ షేక్ బాజీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో ఉన్న వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. తదనంతరం గ్రామంలోని పార్టీ నాయకులు సమావేశం ఏర్పాటు చేసి మండలంలో ప్రస్తుత పార్టీ పరిస్థితుల పై చర్చిస్తారని తెలియజేశారు.

## డాక్టర్ వై.యస్.ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం!



పెడన, ప్రజాపాలన ప్రతినిధి: రైతు దినోత్సవంగా నిర్వహిస్తున్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి రోజున రైతు సంక్షేమాన్ని కాంక్షిస్తూ చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పెడన శాసనసభ్యులు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలత బుధవారం పలు శాఖల అధికారులతో సమీక్షించారు. పెడన మార్కెట్ యార్డ్ లో జులై 8 వ తేదీ ( గురువారం ) జరగనున్న మహానేత డాక్టర్ వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని, రైతు దినోత్సవం పెడన మార్కెట్ యార్డులో ప్రారబోత్సవానికి సిద్ధం కానున్న డాక్టర్ వై.యస్.ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ను ఈ సందర్భంగా పరిశీలించి గురువారం ఉదయం జరగబోయే పలు కార్యక్రమ వివరాలను తెలిపారు.ఉదయం 08:30 గంటలకు పార్టీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా బయల్దేరి బందరు రోడ్డులోని పెట్రోల్ బంక్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ వై.ఎస్.ఆర్ పార్క్ ప్రారంభిస్తారు, అనంతరం బస్ స్టాండ్ దగ్గర ఉన్న మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తారు...తర్వాత బంటుమిల్లి రోడ్డు సెంటర్లో భారీ కేక్ కటింగ్ కార్యక్రమం జరపనున్నారు.ఉదయం 9:30 గంటలకు జయలక్ష్మి సొసైటీ రోడ్డులో ఏర్పాటు చేసిన దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత తోటమూల సెంటర్లో ఉన్న మహానేత డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తారు.. ఉదయం 10 గంటలకు పెడన మార్కెట్ యార్డులో జరుగు రాష్ట్ర స్థాయిలో జరగనున్న డాక్టర్ వైఎస్సార్ జయంతి మరియు రైతు దినోత్సవంలో భాగంగా ,మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మించిన డాక్టర్ వై.ఎస్.ఆర్ అగ్రి టెస్టింగ్ లాబ్ ని రాష్ట్ర మంత్రులు పేర్ని వెంకట్రామయ్య ( నాని ) ,కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని), వెల్లంపల్లి శ్రీనివాసరావు ,జిల్లా కలెక్టర్ జె. నివాస్ గారు,జే.సీ. డాక్టర్ కె. మాధవిలత జిల్లా సహచర శాసనసభ్యులతో కలసి ప్రారంభించిన వెంటనే అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలందరూ కోవిడ్ నిబంధనలు తప్పక పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయ అధికారులు, నియోజకవర్గంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధివెలంపల్లి పౌండేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన నగర పాలక సంస్థ మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి.విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎర్ర కట్ట డౌన్, ఫోర్ మెన్ బంగ్లా 55వ డివిజన్‌లో ప్రజలు వివిధ కార్యక్రమలు నిర్వహించుకునేందుకు గాను పార్క్ స్థలంలో రేకుల షెడ్ నిర్మాణానికి బుధవారం నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, దాత వెలంపల్లి అశ్విత భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శీరం శెట్టి పూర్ణచంద్రరావు, యలకల చలపతి రావు, అబ్దుల్ అకీమ్ అర్షద్ మరియు వైసీపీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

# ప్రజలు విద్యావంతులు మేధావులు: బి.ఎస్.రాములు



**సమిష్టి కృషి ప్రాధాన్యత:**

ఈ మధ్య ముఖ్యమంత్రి వైయస్ జగన్ సమిష్టి కృషితో తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలలో , మీడియాలో , జాతీయ స్థాయిలో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. విద్యా వైద్యరంగాలలో ఇటీవల ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తీర్చి దిద్దిన తీరు దేశానికి ఆదర్శంగా నిలిచింది. జగన్ అదే కోవలో కంచ ఐలయ్య, మురళి ఐఏఎస్ వంటి అనుభవజ్ఞుల సలహా సహాయ సహకారాలతో ఆంధ్ర ప్రదేశ్ వరిస్థితులకనువుగా విద్యారంగంలో అనేక మార్పులు తీసుకు వచ్చారు. ఇంగ్లీషు మీడియం తప్పనిసరి చేశారు.

**విద్యార్థుల తల్లి దండ్రులకు చేయూతబీ**

తెలుగు కూడ ఒక సబ్జక్టుగా తప్పనిసరి చేయడంతో ఇంగ్లీషు మీడియంను వ్యతిరేకించిన తెలుగు భాషావాదులు ఊరట చెందారు. ఇది విజయవంతం కావడానికి ఉపాధ్యాయులకు ఇంగ్లీషు మీడియం లో బోధన సామర్థ్యం పెంపుదలకు ప్రత్యేక శిక్షణ కొనసాగుతున్నది. ఆనాడు మహాత్మా జ్యోతిబా ఫూలే, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, నెహ్రూ , వాజపేయి, అద్వాణీ ,తదితరులు ఇంగ్లీషు మీడియంలో చదువుకుని ఎదిగారు. ఇపుడు ఇంకా అనేక సౌకర్యాలు పెరిగినందున ఇంగ్లీషు మీడియం ఉత్సాహంగా చదువుకోవచ్చు. ప్రజల జీవితాల్లో ఇదొక మలుపు. దీన్ని విజయవంతం చేయడానికి విద్యార్థులకోసం తల్లిదండ్రులకు 15 వేలరూ. చేయూత అందిస్తున్నారు.

**కేంద్రీయ సెలబస్ తో జాతీయ స్థాయిలో ఎదుగుదల:**

నీట్ వంటి అనేక పరీక్షలో మనవారు చాలా సీట్లు ఉద్యోగాలు కోల్పోతున్నారు. దీనికి పరిష్కారం

కేంద్రం ప్రవేశ పెట్టిన సిబిఎస ఈ సిలబస్ అన్ని స్కూళ్లకు తప్పనిసరి చేయడం. దీనివల్ల అన్ని హైస్కూల్లు 12 వ తరగతి వరకు నడుస్తాయి. తద్వారా ఇంటర్మీడియట్ కాలేజీ సిబ్బంది వగైరా భారం తగ్గుతుంది. హైస్కూలున్న ప్రతి చోట 12 వ తరగతి అందుబాటులోకి వచ్చింది. జాతీయ స్థాయి ఉన్నత విద్య ఉద్యోగాలకు ఈ సిలబస్ ఎంతో సహకారి. ప్రయివేటు జూనియర్ కాలేజీలైన నారాయణ, చైతన్య కాలేజీల దోపిడీకి అడ్డుకట్ట పడుతుంది. ములుగు కలెక్టర్ గా అనేక అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ నేతకు తన ధోరణికి సరిపడక విమర్శించడంతో రాజీనామా చేసిన మురళి ఆం. ప్ర. లో విద్యారంగాన్ని ఇలా కేజ్రీవాల్ తో పోటీ పడి తీర్చి దిద్దుతున్నారు. వారికా స్వేచ్ఛ, బడ్జట్లు సిబ్బంది సౌకర్యాలు అందించారు. ఇలా అనేక చర్యలు తీసుకోవడం, పథకాలు చేపట్టడం ద్వారా కేజ్రీ వాల్ ను మించి పోయారని కంచ ఐలయ్య చేసిన ప్రశంస గమనించ దగినది.

**గ్రామీణ వలంటీర్ల సేవలు వారి ఉపాధి**

ముఖ్యమంత్రి వైయస్ జగన్ పథకాల రూపకల్పనలో మేధావుల తోడ్పాటు , మద్దతు ఎనలేనిది. ఆయా పథకాలపై విమర్శలు ఎలా ఉన్నా అనేక పథకాల రూప కల్పనలో విద్యానంతుల మేధావుల పాత్ర విస్మరించలేనిది. నూతన ఒరవడిని సృష్టిస్తున్నది. లక్ష యాభయి వేల మంది గ్రామీణ వలంటీర్లు ఇంటింటికి వెల్లి అన్ని అవసరాలను డోర్ డెలివరీ చేస్తున్నారు. ప్రభుత్వంతో ఏ పనిబడినా వలంటీర్స్ చేసి పెడుతున్నారు. మరోవైపు పది వేల వ్యాన్లు ఇచ్చి ఉపాధి కల్పించడంతో పాటు రేషన్ బియ్యం ఇంటికే సరఫరా చేయడం ప్వేశ పెట్టారు. ఇది ఎంత సౌకర్యమో వేరే చెప్ప పని లేదు. ఆర్సీ, మునిసిపాలిటీ, గ్రామ పంచాయతీ, విద్యుత్ తదితర శాఖలలో మొత్తం కలిపి గత రెండేల్లలో నాలున్నర లక్షల మంది యవకులకు ఔట్ సోర్సింగ్ ద్వారా ఉపాధి కల్పించడం మాటలు కాదు. చిన్న ఉద్యోగమైనా పని దొరికిందని వేలాది మంది పెళ్లిల్లు అయ్యాయి. నిరుద్యోగ బృతికన్నా ఇది మంచి ప్రణాళిక. తెలంగాణలో ఈ విధంగా చేస్తే మూడు లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. తెలంగాణలో సిబి ఎస్ ఈ సిలబస్ ప్రవేశ పెడితే జూనియర్ కాలేజీల అవసరం తీరుతుంది. పరీక్షల భయం తగ్గుతుంది. పొరుగు రాష్ట్రాన్ని అనుకరించకుండా రెసిడెన్షియ్ పాఠశాలలను, వాటిలో సెక్షన్లను రెట్టింపు చేయవచ్చు. తద్వారా ప్రస్తుతం ఉన్న నాలుగున్న లక్షలమంది విద్యార్థులు 12 లక్షలవుతారు. ఏక గవాక్షంలో 12 వ తరగతి ఆ తరువాత నూతన కోర్సులతో డిగ్రీ కాలేజీలను అనుసంధానిస్తే కెజి టు పిజి లక్ష్యం ముందుకు సాగుతుంది.

**ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఒక మంత్రితో సమానం:**

వైయస్ జగన్ ప్రతి కులానికి ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేశారు. 57 కార్పోరేషన్లు ! తద్వారా ప్రతి కులం తమకొక మంత్రి ఉన్నాడనే , రాజధానిలో కేంద్ర నాయకత్వం ఉందనే ధైర్యం పెరిగింది. . ఇది అన్ని రాష్ట్రాలు స్వీకరించి అమలు చేయడం ద్వారా ఆయా కలాలకు రాజకీయ ప్రాతినిధ్యం, అభివృద్ధి సంక్షేమ ప్రణాళికలు నిర్దిష్టంగా కులాలన్ని ఎదగడానికి అవకాశం కలుగుతుంది. ఇలా ప్రతి కులానికి ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ల ను నియమించడం దానికదే ఒక మలుపు. రాజకీయ అధికారం అందని కులాలకు ఇలా భాగస్వామ్యం అందించడం వల్ల తమకు ఒక రాజకీయ కేంద్రం రాజధానిలో దొరికిందని సంతోష పడ్డారు.

**కౌలురైతులకు డ్రయివర్లకు ఆసరా:**

ఆం.ప్రలో వృద్దులు ఒంటరి మహిళలకు 2250 రూ. పెన్షన్ అందరికి తెలిసిందే. జగన్ పేదలకు, మహిళలకు, విద్యార్థులకు, ఆటో డ్రయివర్లకు , చేయూత నందించడం, బడా రైతులకు కాకుండా రైతులకు, కౌలుదారులకు చేయూత నీయడం , కరోనా ను ఆరోగ్య శ్రీ లో చేర్చడం మొదలైన వన్నీ సరైనసాహసోపత చర్యే. స్వీకరించ వలసినవే. వీటి వెనక వున్న విద్యావంతులను, మేధావులును, జగన్ మేధో మదనాన్ని అభినందించ వలసినదే.

**తెలంగాణ ప్రత్యేకత రెసిడెన్షియల్ స్కూల్లు:**

జగన్ ను అనుసరించక పోయినా ప్రస్తుతం సంఖ్య పెంచితే తెలంగాణలో 915 రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలలో నాలుగున్నర లక్షల బాల బాలికలు నఉన్నత ప్రమాణాలతో ఇంగ్లీషు మీడియంలో చదువుకునేవారు నాలుగు రెట్లవుతారు. వీరి ఉన్నత ప్రమాణాలు దేశానికే ఆదర్శం. మోదీ ఇలా దేశవ్యాప్తంగా నెలకొల్పాలన్నారు ఈ మధ్య. ఏం చేస్తారో చూడాలి. తెలంగాణ లోని రెసిడెన్షియల్ స్కూల్లలో సి బి ఎస్ ఈ సెలబస్ ప్రవేశ పెడితే రెండు విధాల మేలు.

**ఉత్సాహవంతుకు ప్రోతాహం కరువు:**

కొన్ని సార్లు అద్భుతాలు సృష్టిద్దామనుకున్న అధికారులకు , నామినేటెడ్ చైర్మన్ లకు

ప్రోత్సాహం అందక పోగా తిరస్కారానికి గురైన చరిత్ర తెలంగాణాది. ఔటర్ రింగ్ రోడ్ రూప కల్పనకు,బీసీ రెసిడెన్షియల్ స్కూల్లు నియోజక వర్గానికి ఒకటి చొప్పున 120 రోజులలో 119 రెసిడెన్షియల్ స్కూల్ల వసతి వెతకడం, సిబ్బందితో పాటు ప్రవేశాలు కూడా పూర్తి చేసి దేశంలో చరిత్ర సృష్టించిన అశోక్ కుమార్ అందుకు బహుమతి గా ఢిల్లీకి విసిరి వేయబడ్డారు. అక్కడ మోదీ అభిమానం చూరగొంటూ గంగానది ప్రక్షాలన వంటి ఎన్ని కార్య క్రమాలు చేశారో.! అలాగే భూపాల పల్లి కలెక్టర్ మురళి ఉద్యోగం వదిలి ఏపీ చేరి ఇవాల ఏ పి విద్యారంగాన్ని మలుపు తిప్పడం విశేషం. 24 లక్షలమందికి కొంత స్థలం ఇచ్చి 340 చదరపు అడుగుల హాల్ బెడ్రూం వంటగది టాయిలెట్ నమూనాకు అంకురార్పణ చేయడం, లక్షా ఎనభయి వేల పెట్టుబడి సమకూర్చడం ఎంతో అభినందనాయం. కత్తి పద్మారావు, బి ఎస్ రాములు దళిత మహిళా సంఘాలుతో ఉద్యమించినవి పూర్తి స్థాయిలో కాకపోయినా ఈ అంకురార్పణను ఆహ్వానించవలసినదే.

**సమాజ హితం కోసం ప్రభుత్వాలతో కలిసి పని చేయాలి:**

విద్యావంతులు మేధావులు అందరు స్వయంగా రాజకీయాల్లో ఎన్నిక కాలేక పోవచ్చు. తమకు ఇష్టమైనవారిని ప్రజలు ఎన్నుకోక పోవచ్చు. అయినా ప్రజల మేలు కోసం ప్రజలెన్నుకున్న వారితో కలిసి పని చేయడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది అనడానికి ఎన్నో ఉదాహరణలు. ఐ ఏ ఎన్ అధికారులు మొదలుకొని అన్ని స్థాయిల ఉద్యోగులు ఉపాధ్యాయులు, పోలీసులు, అధికారంలోకి వచ్చిన వారితో కలిసి ప్రజల కోసం పని చేయక తప్పదు. ఉపాధ్యాయులు , ప్రొఫెసర్లు కూడా ఇలా ప్రజల కోసం ప్రభుత్వం తో కలిసి పని చేయక తప్పదు. ప్రభుత్వ యంత్రాంగానికి , వ్యవస్థలకు వెలుపల వున్న వారు కూడా ప్రజల కోసం అధికారంలో ఉన్నవారికి ప్రజల మేలుకోసం కలిసి పని చేసినపుడే వారి మేధస్సుకు, విద్యకు , ప్రజా ప్రయోజనం చేకూరుతుంది. కొందరు భిన్నాభిప్రాయాన్ని, వ్యతిరేకత ను వ్యక్తం చేస్తూ ప్రజల కోసం పని చేయాల్సిన కర్తవ్యాన్ని వదిలేస్తారు. పైగా ప్రభుత్వంతో కలిసి ప్రజల కోసం పని చేసేవారిని విమర్శించడం పనిగా పెట్టుకుంటారు. తద్వారా వారి ఆత్మ శాంతించవచ్చు. వారి ఇగో అహం తృప్తి చెందవచ్చు. అయితే ప్రజలకు మేలు చేసే మాటేమిటి?

**సూచనలు వేరు విమర్శలు వేరు:**

ప్రజల మేలు కోరేవాల్లు ప్రభుత్వానికి సూచనలు చేయవచ్చు. ప్రజలను మలచ వచ్చు. కాని చాలామంది ప్రభుత్వాలను, పథకాలను విమర్శించడానికి పరిమితమవుతారు. ప్రజలకోసం ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి ముందుకు రారు. విద్యావంతులు మేధావులు ప్రభుత్వం కన్నా కాస్త అడ్వాన్స్ థింకింగ్ చేయ గలగాలి. ఆ ప్రభుత్వం యొక్క, పార్టీ యొక్క ప్రణాళిక, పరిధి , పరిమితి గుర్తెరగాలి. ఆ పరిమితుల్లోనే ప్రజలకు మేలు చేయడానికి ఆలోచించాలి. సూచించాలి. కొన్ని సార్లు లేదా అనేక సార్లు ప్రభుత్వ నిర్ణయాలు వెలువడ్డాక విషయం తెలుస్తుంది. మరికొన్ని ఆచరణలోకి వచ్చాక లోపాలు తెలుస్తాయి. అపుడు విమర్శించాలనిపిస్తుంది. చాలామంది ఇలా విమర్శించే అవకాశాన్ని వదులుకోరు. అయితే వారి వద్ద ఇంత కన్నా మంచి ప్రణాళిక ఉండదు. ఉంటే దాన్ని ముందునుంచే నూతన ప్రతి పాదన , సూచనల పేరుతో. ప్రజలలో వ్యాప్తి చేయాలి. అలా చేసినపుడే వాటిని ఆలస్యంగానైనా ఇలాంటి సందర్భాల్లో స్వీకరిస్తారు.

**అయినా ప్రజల కోసం కలిసి పని చేయాలి:**

చాలా సందర్భాలలో మేధావులకు , ఉన్నతాధికారులకు అవకాశాలు నిరాకరించ బడుతాయి. నేతలు తమ కన్నా గొప్ప వారిని గౌరవించలేరు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను రాజ్యాంగ సభ లో చేరకుండా ఎన్నో ప్రయత్నాలు చేశారు. అందుకు అంబేద్కర్ విసిగి పోలేదు. చివరకు రాజ్యాంగ సభలో అవకాశం వచ్చింది. లేదా ఉదాత్తుల సహకారంతో అవకాశం ఇవ్వబడింది. అపుడు అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణ సారధ్యం వహించారు. అపుడున్న పరిస్థితులలో అందరి ఆమోదం సాధించే పరిమితిలో ప్రజలకోసం, ఎన్నో అంశాలను పొందు పరిచారు. భారత రాజ్యాంగం ఉత్తమ రాజ్యాంగంగా రూపొందింది. మేధావులు విద్యా వంతులు అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ఎవరు , ఏ పార్టీ అధికారంలో ఉన్నా తమ అధ్యయనం, మేధస్సు, ఉపయోగించి ప్రజల కోసం ఆ ప్రభుత్వాలు చేయగలిగే పరిమితిని దృష్టిలో ఉంచుకొని సూచించాలి. ప్రతిపాదించాలి. ప్రజలలో వాటి పట్ల ఆసక్తి కలిగించాలి. ప్రజల ఆసక్తిని , ఒత్తిడిని గమనించి వీలు వెంట ప్రభుత్వం స్వీకరిస్తుంది.

**తెలంగాణ మేధావులు విద్యావంతులు:**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మీ సేవలు ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందించాల్సిన సమయం ఆసన్నమైంది. తెలంగాణ పునర్నిర్మాణంలో మీరూ భాగ స్వాములు కావాలి అని తెలంగాణ ఉద్యమ కారులను కేసీఆర్ ఆహ్వానించారు. అవకాశాలు అందుకొని ప్రజలకోసం ఆ వరిధి పరిమితిలోనే ప్రజలకు మేలు చేసి ఆదర్శంగా నిలవడమే కర్తవ్యం. ఆ విధంగా చూసినపుడు ఘంటా చక్రపాణి, బి ఎస్ రాములు , మల్లేపల్లి లక్ష్మయ్య, అల్లం నారాయణ, ఎర్రోల్ల శ్రీనివాస్, నందిని సిధారెడ్డి, తదితరులు తెలంగాణ రాష్ట్ర పునర్ నిర్మాణంలో ఆయా రంగాల్లో అపూర్వంగా కృషి చేశారు. చేస్తున్నారు. నూతన చరిత్ర సృష్టించారు.

**తప్పుడు భావాలు పలాయన వాదాలు:**

ప్రభుత్వంలో చేరడమే ప్రజలకు దూరమవడం, పాలకవర్గాలకు సేవ చేయడం అనుకునే వాల్లు తమకు తెలియకుండానే ఈ ప్రభుత్వం వేరు ప్రజలు వేరు అని భావిస్తున్నారు. ప్రజల కోసమే ప్రభుత్వం. వారు ప్రజలను ప్రభుత్వాన్ని తమదిగా మార్చుకోవాల్సిన విషయాన్ని వదిలి వేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగస్థులందరూ ప్రభుత్వం ననుసరించి పని చేయాల్సిందే. కొందరు ప్రభుత్వం లో భాగంగా వుంటూ ప్రభుత్వాన్ని విమర్శించ లేదేమని అంటారు. ఇది మరీ విడ్డూరం. ఏ స్కూల్లో , ఏ సంస్థలో పని చేస్తూ ఆ సంస్థను విమర్శిస్తూ అందులో ఎలా ఉంటారు. సూచనలు అంతర్గతంగా చేస్తారు.బయట వున్న వారు మాట్లాడినట్టు అన్నిటి మీద ఎట్ల పడితే అట్ల మాట్లాడడం అరాచకం అవుతుంది. తన పనికి సంబంధించిన శాఖ గురించి సూచనలు అనుభవాలు చెప్తారు. వాటిని స్వీకరించ వచ్చు. స్వీకరించక పోవచ్చు. ఏయే ఐ ఏ ఎస్ అధికారి ఏ పని చేశారో ప్రత్యేకంగా చెప్పరు. అందరి పని కలిస్తేనే ప్రభుత్వం.

**ప్రభుత్వం ద్వారా సేవ చేయడం మంచి అవకాశం:**

ప్రభుత్వం ద్వారా సేవ చేసే అవకాశం ఒక మంచి అవకాశం. మంచి పనులు చేసిన వారే చరిత్రలో నిలిచి పోతారు. కొత్త నీరు వచ్చి పాత నీరు కొట్టుక పోయినట్టుగా కొత్తవారి చరిత్ర పాతవారి చరిత్ర కూడా కొట్టుకు పోతుంది. మిగిలేది బహుకొద్ది. 75 ఏళ్లలో ఎంత మంది మంత్రుల పేర్లు గుర్తున్నాయి? దేశంలోని ఎంత మంది ముఖ్యమంత్రుల పేర్లున్నాయి? ఇక అధికారుల పేర్లు , న్యాయ మూర్తుల పేర్లు, నామినేటెడ్ నియామకపు కర్తవ్యాలు నిర్వర్తించిన వారి పేర్లు గుర్తుంటాయా? ప్రజల కోసం పని చేయడానికి ఒక అవకాశం వచ్చిందనే స్వీయ సంతృప్తి ఒక్కటే మిగులుతుంది. వారి స్వీయ చరిత్ర లో కొన్ని పేజీలు పెరుగుతాయి. ప్రభుత్వ ఏలికల

కన్నా ఎంతో ఉన్నతులైన వారు కూడా ప్రజలకోసం వినయంగా పనిచేస్తారు.

**గురువులే సలహాదారులు :**


గురువుల స్థానంలో ఉండాల్సిన వారు సలహాదారులుగా కొనసాగుతుంటారు. రాజ్యాంగ నిర్మాణం విధించిన పరిమితి ఇది. గాంధీజీకి కూడా రాజ్యాంగంలో స్థానం లేదు. జాతిపిత గా పిలుచుకునే గాంధీని , అలాంటి వారిని లొకేట్ చేసే అవకాశం రాజ్యాంగ పరంగా, నిర్మాణ పరంగా లేదు. ఆయన కాంగ్రెస్ అధ్యక్షుడుగా కాంగ్రెస్ ను నడిపించ లేదు. కాంగ్రెస్ అధ్యక్షులు ఎవరుంటాలని నిర్దేశించిన స్థానం ఆయనది. రూపాయి నోట్ల పై వారి బొమ్మ ఉండాలని రాజ్యాంగంలో లేదు.

ఇపుడు గురువుగా కాకుండా సలహా దారు రూపంలో కొనసాగాల్సి రావచ్చు.

అయినా వచ్చిన లోటేమీ లేదు. ఉండదు. ఎవరి చరిత్ర వారిది. ప్రభుత్వానికి సకాలంలో ప్రజల మంచి కోసం సూచనలు చేయనివారికి విమర్శించే అర్హత కూడా ఉండదు. భావ ప్రకటన స్వేచ్ఛ ఉంది. అది నిర్మాణాత్మకంగా మలుచుకో గలిగితే ఎదుగుతారు.

పార్టీలకు అతీతంగా విద్యావంతులు మేధావులు వరు ప్రభుత్వంలో ఉన్నా ప్రజల మేలు కోరి ఎప్పటికప్పుడు సూచనలివ్వడం, ప్రజలను మలచడం ద్వారా సమాజాన్ని ముందుకు నడపడం వారి కర్తవ్యం. అందుకు గొప్ప ఆదర్శం అంబేద్కర్. మరో ఉదాహరణ బి పి మండల్. పెరియార్ రామస్వామి నాయకర్. పదవులు ఉండనీ లేక పోనీ... సంఘ సంస్కరణలకు పూనుకున్న వారు , చరిత్రను మలుపు తిప్పిన వారు , చరిత్రలో నిలిచి పోతారు. అలా అవకాశాలు కల్పించిన ఏలికలు కూడా చరితార్థుల వుతారు. నరేంద్ర మోదీ, కేజ్రీవాల్, కెసిఆర్ , జగన్ ఈ విషయంలో, విద్యావంతుల మేధావుల సూచనలు స్వీకరించడంలో ఎవరు ముందుంటారో చరిత్ర నిర్ణయిస్తుంది.

# గుండె మీద కోవిడ్ బండ..



కరోనా ప్రభావం గుండె మీద కూడా ఉంటుంది. మరీ ముఖ్యంగా హృద్రోగుల గుండె మీద ఈ వైరస్ భిన్నమైన ప్రభావం చూపిస్తుంది. కాబట్టి ఎప్పుడు అంతమవుతుందో తెలియని ఈ కరోనా కాలంలో హృద్రోగులు మరింత అప్రమత్తంగా ఉండాలంటున్నారు ప్రముఖ హృద్రోగ వైద్యులు డాక్టర్ మన్నెం గోపీచంద్!

కరోనాతో కూడిన భయం, ఆందోళన సర్వత్రా ఉంది. వైరస్ వ్యాప్తి, పెరుగుతున్న కేసులు మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. సన్నిహితులు, బంధువుల మరణాలు, ఒడిదొడుకులకు గురైన ఆర్థిక పరిస్థితులు... ఇలా వేర్వేరు మార్గాల ద్వారా కొత్త ఒత్తిడిలు దైనందిన జీవితంలోకి వచ్చి కలిశాయి. ఇలాంటి భిన్న ఒత్తిడులన్నీ అప్పటికే ఉన్న గుండె సమస్యలను పెంచడంతో పాటు ఉన్న గుండె జబ్బులను మరింత తీవ్రం చేసేవే! వీటికి తోడు మధుమేహం, అధిక రక్తపోటు, కుటుంబ చరిత్రలో గుండె జబ్బులు కలిగిన వాళ్లు... ఈ కోవకు చెందినవాళ్లలో గుండె జబ్బులు ప్రస్తుత కరోనా కాలంలో బయల్పడే అవకాశాలు ఎక్కువ. కాబట్టి ఇలాంటి సమయంలో గుండెజబ్బులను తెలిపే లక్షణాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు.

శ్వాస అందకపోవడం: దైనందిన జీవితంలో రోజూ చేస్తున్న పనులే కొత్తగా ఆయాసం కలిగిస్తూ ఉంటే అలక్ష్యం చేయకూడదు. కొద్ది దూరంలో ఉన్న దుకాణానికి రోజూ నడిచి వెళ్లేటప్పుడు కలగని ఆయాసం కొత్తగా మొదలైతే అనుమానించవలసిందే!

అలసట: అంతకుముందు లేని అలసట కొత్తగా మొదలైనా అప్రమత్తం కాక తప్పదు. రోజూ చేసే ఒక చిన్న పనిని అలసట కారణంగా చేయలేకపోతున్నా, వాయిదా వేస్తున్నా ఆ మార్పును కూడా తేలికగా తీసుకోకూడదు.

ఛాతీలో అసౌకర్యం: ఛాతీలో ఎలాంటి అసౌకర్యం కలిగినా అశ్రద్ధ చేయకూడదు. ఛాతీలో తలెత్తే అసౌకర్యాన్ని గ్యాస్ట్రిక్ ట్రబుల్‌గా భావించి, రెండు త్రేన్పులు రాగానే రిలీఫ్ వస్తుంది అనుకునేవాళ్లు కూడా ఇటువంటి లక్షణాన్ని తీవ్రంగానే పరిగణించాలి. వైద్యులను కలిసి అది గుండెజబ్బు కాదని నిర్థారించుకోవాలి. గుండె సమస్యలు కూడా ఇవే లక్షణాలను కలిగి ఉంటాయి. కాబట్టి 40 ఏళు దాటినవాళ్లు, కుటుంబ చరిత్రలో గుండె సమస్యలు ఉన్నవాళ్లు, ధూమపానం అలవాటు ఉన్నవాళు, మధుమేహం, అ?ధిక రక్తపోటు కలిగినవాళ్లు ఛాతీలో అసౌకర్యాన్ని తీవ్రంగానే భావించాలి.

హఠాత్తుగా గుండెపోటు ఎందుకు?

ఎటువంటి ఆరోగ్య సమస్యలూ లేనివారికీ గుండెపోటు రావచ్చు. వైద్యులు కూడా కచ్చితంగా కనిపెట్టలేని కారణాలు గుండెపోటుకు దారితీయవచ్చు. ఎటువంటి శారీరక వ్యాయామం చేయకుండా ఎక్కువ క్యాలరీలతో కూడిన ఆహారం తీసుకుంటే క్రమేపీ అది శరీరంలో కొవ్వులా పేరుకున్నట్టే, మానసిక ఒత్తిడి కూడా ఎక్కువ కాలం పాటు కొనసాగితే, క్రమేపీ అది గుండె మీద ఒత్తిడిని పెంచి గుండెపోటుకు దారితీస్తుంది. ఇలా శరీరంలో పెరిగే ఒత్తిడి... ఎడ్రినలిన్, డోపమైన్ హార్మోన్ల మీద ప్రభావం చూపించి, ఫలితంగా గుండెలోని రక్తనాళాలు కుంచించుకుపోయేలా చేసి, గుండెపోటుకు లోను చేస్తుంది. కొందరి కుటుంబ చరిత్రలో గుండె జబ్బులు ఉంటాయి. ఆ కోవకు చెందిన వాళ్లు, షుగర్, బీపీ, గుండెజబ్బు లక్షణాలు లేవు కాబట్టి ఆరోగ్యం నిక్షేపంగా ఉంది అనుకుంటారు. కానీ వీరిలో 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ముంచుకొచ్చే గుండెజబ్బులను ముందుగానే గుర్తించడం కోసం పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. కాబట్టి గుండెజబ్బుల మీద అవగాహన ఏర్పరుచుకుని అప్రమత్తంగా నడుచుకోగలిగితే హఠాత్తుగా గుండెపోటుకు లోనయ్యే అవకాశాలు తగ్గుతాయి.

గుండె మీద ప్రభావం!

కరోనా కారణంగా గుండెజబ్బులు తలెత్తడం కాకుండా, అప్పటికే ఎంతోకొంత గుండె సమస్యలు ఉండి, ఈ వైరస్ కారణంగా ఆ సమస్యలు తీవ్రమయ్యే పరిస్థితి ఉంటుంది. అలాగే అప్పటికే గుండె సమస్యలు ఉన్న వారికి కరోనా సోకితే, సమస్య మరింత తీవ్రం కూడా కావచ్చు. మరీ ముఖ్యంగా కొవిడ్ సోకిన వ్యక్తుల గుండె మీద వైరస్ ప్రభావం మూడు రకాలుగా ఉంటుంది. వీరిలో గుండెకు సంబంధించి ప్రధానంగా తలెత్తే సమస్యలు ఏమిటంటే...

రక్తం గడ్డలు: కొవిడ్ వల్ల రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టే స్వభావం పెరుగుతుంది. దాంతో రక్తసరఫరా సక్రమంగా జరగక ప్రధాన అంతర్గత అవయవాలు దెబ్బతినే అవకాశాలు పెరుగుతాయి. మరీ ముఖ్యంగా రెండు మిల్లీమీటర్ల స్వల్ప వైశాల్యం ఉండే గుండెలోని సూక్ష్మ రక్తనాళాల్లో రక్తం గడ్డ ఏర్పడితే గుండెకు సంబంధించిన కొంత కండరం డ్యామేజీ అవుతుంది. దాంతో గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి కొవిడ్ సోకిన వారికి తప్పనిసరిగా రక్తం పలుచన చేసే మందులు వాడవలసి ఉంటుంది.

మయోకార్డైటిస్: వైరస్ సోకినప్పుడు శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ తలెత్తడం సహజం. ఈ ఇన్‌ఫ్లమేషన్ గుండె కండరాల్లోనూ తలెత్తి, ఆ భాగం మేరకు పనిచేయడం మానేస్తుంది. ఈ స్థితే వైరల్ మయోకార్డైటిస్!

పూర్వపు సమస్య: కొవిడ్ సోకక ముందు నుంచే వ్యక్తికి గుండె సమస్యలు ఉండి ఉంటే, గుండె మీద ఒత్తిడి రెట్టింపు అవుతుంది. దాంతో హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు పెరుగుతాయి.

కరోనా వచ్చి తగ్గితే?

కరోనా సోకిన తర్వాత మయోకార్డైటిస్ సమస్య బయల్పడినట్టైతే, ఆ సమస్య కరోనాకు పూర్వం నుంచీ ఉండి ఉందని అర్థం చేసుకోవాలి. ఇలాంటి వ్యక్తులు కరోనా నుంచి పూర్తిగా కోలుకున్న ఆరు నెలల వరకూ జాగ్రత్తగా ఉండక తప్పదు. వీరిలో గుండె బలహీనత దీర్ఘకాలం పాటు కొనసాగే అవకాశం ఉంది. అయితే కరోనా సోకిన సమయంలో రక్తం గడ్డ కట్టే స్వభావంతో గుండె కండరం దెబ్బతినే సమస్య (మయోకార్డైటిస్) కరోనా నుంచి కోలుకున్న తర్వాత కూడా కొనసాగే పరిస్థితి ఉండదు. అయితే కరోనాకు గురయిన తీవ్రత (మైల్డ్, మోడరేట్, సివియర్) ఆధారంగా ఈ ఇన్‌ఫెక్షన్ నుంచి కోలుకున్న తర్వాత తగిన జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది.

స్వల్పంగా: స్వల్పంగా కరోనా ఇన్‌ఫెక్షన్‌కు లోనయిన వాళ్లు మిగతా అందరిలాగే మాస్క్ ధరించడం, సామాజిక దూరం పాటించడం, పరిశుభ్రంగా ఉండడం లాంటి జాగ్రత్తలను కొనసాగించాలి. అలాగే పోషకాహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం అవసరం.

మధ్యస్థంగా: కరోనా చికిత్సలో భాగంగా స్టిరాయిడ్ చికిత్స తీసుకున్నవాళ్లు కచ్చితంగా బలహీనతకు లోనవుతారు. కోలుకునే కాలం కూడా ఎక్కువగానే ఉంటుంది. కాబట్టి సరైన ఆహారం తీసుకోవడంతో పాటు తేలికపాటి వ్యాయామాలు చేస్తూ శరీరాన్ని బలపరుచుకోవాలి. వైద్యుల సూచన మేరకు నడుచుకోవాలి. కొ మార్బిడ్ కోవకు (అధిక రక్తపోటు, మ?ధుమేహం) చెందినవాళ్లు కరోనా నుంచి పూర్తిగా కోలుకున్న తర్వాత జనరల్ హార్ట్ చెకప్ చేసుకుంటూ వైద్యుల సలహాల మేరకు నడుచుకోవాలి.

తీవ్రంగా: ఈ కోవకు చెందిన వాళు ఎక్కువ కాలం పాటు స్టిరాయిడ్లు వాడతారు కాబట్టి పూర్తిగా కోలుకోవడానికి రెండు నుంచి మూడు నెలల సమయం పడుతుంది. కొందరికి ఆరు నెలలు కూడా పట్టవచ్చు. తీవ్రంగా జబ్బుపడిన ఈ వ్యక్తులు ఊపిరితిత్తులు గట్టిపడే లంగ్ ఫైబ్రోసిసకు కూడా లోనవుతారు. కాబట్టి వీళ్లు కచ్చితంగా సరైన ఆహారం, ఆరోగ్యకరమైన అలవాట్లు కొనసాగించాలి. కాబట్టి కరోనా నుంచి బయటపడినా, శరీర సత్తువ, స్పందించే తీరు ఆధారంగా జీవనశైలిని ప్రణాళికాబద్ధంగా నడిపించాలి. అలాగే వైద్యులను క్రమంతప్పక సంప్రతిస్తూ జాగ్రత్తగా వ్యవహరించాలి.

స్టెంట్లు, ఓపెన్ హార్ట్ సర్జరీ అయినవాళ్లు!

గుండెకు స్టెంట్లు వేయించుకుని లేదా సర్జరీ చేయించుకుని ఇంటికి వెళ్లగానే, సన్నిహితులు మర్యాదపూర్వకంగా వచ్చి కలుస్తూ ఉండడం సహజం. అయితే కరోనా సమయంలో ఇలా వచ్చి కలిసే వాళ్ల ద్వారా స్టెంట్లు వేయించుకున్న వ్యక్తులకు వైరస్ సోకే ప్రమాదం ఉంటుంది. కాబట్టి సాధ్యమైనంత వరకూ కొత్త వాళ్లను కలవకపోవడమే మేలు. అలాగే సాధారణ వ్యక్తుల మాదిరిగానే కొవిడ్ సంబంధిత జాగ్రత్తలు తీసుకోవడం కొనసాగించాలి.

గుండెపోట్లు ఉదయాన్నే ఎందుకు?

ఎక్కువ శాతం మందికి అర్థరాత్రి దాటిన తర్వాత రెండు లేదా మూడు గంటల సమయంలో గుండెపోట్లు వస్తూ ఉంటాయి. ఇందుకు ప్రధాన కారణం ఎక్కువ సమయం పాటు విశ్రాంతిలో ఉండడం మూలంగా రక్తం గడ్డకట్టే మెకానిజం స్తబ్దుగా ఉండడమే! దాంతో గుండెకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడి గుండెపోట్లు వస్తూ ఉంటాయి. అలాగే ఈ సమయంలో శరీరం నిద్రావస్థలో ఉండడం మూలంగా 'ఫ్లైట్ అండ్ ఫ్రైట్' రెస్పాన్స్ కూడా కరవవుతుంది. సర్వైవల్ ఇన్‌స్టింక్ట్‌లో భాగమైన ఈ శరీర స్పందన కూడా రాత్రి వేళ తగ్గుతుంది. కాబట్టి అర్థరాత్రి గుండెపోటుకు గురయినప్పుడు శరీరం మిగతా సమయాలలో స్పందించిన విధంగా స్పందించదు. దాంతో బాడీ డిఫెన్స్ మెకానిజం స్తబ్దుగా ఉండిపోయి, గుండెపోటు తీవ్రతతో ప్రాణాలు కోల్పోయే స్థితి తలెత్తుతుంది.

కొవిడ్ సమయంలో గుండె చికిత్సలు!

కొవిడ్ కారణంగా గుండెజబ్బులు తలెత్తినా, గుండెజబ్బులు కలిగిన వాళ్లకు కొవిడ్ సోకినా సర్జరీకి బదులుగా స్టెంట్లు వేసే పరిస్థితి ప్రస్తుతం కొనసాగుతోంది. స్టెంట్లతో ఆరోగ్యాన్ని కుదుటపరిచి, కొవిడ్ వార్డులో సంబంధిత చికిత్స కొనసాగిస్తారు. పూర్తిగా కరోనా నెగటివ్ ఫలితం వచ్చిన తర్వాత సర్జరీకి సిద్ధం చేస్తారు. ఇలా కాకుండా పరిస్థితి తీవ్రంగా ఉండి, సర్జరీ అత్యవసరమైతే అలాంటి వాళ్లకు కొవిడ్ ఉన్నా గుండె సర్జరీలు చేయక తప్పదు.

ఒత్తిడి ఎంత?

ఒత్తిడి పట్ల స్పందించే స్వభావం ఒక్కొక్కరిలో ఒక్కోలా ఉంటుంది. ప్రతి వ్యక్తికీ దైనందిన జీవితంలో ఎంతోకొంత ఒత్తిడి ఉంటూనే ఉంటుంది. కాబట్టి ఒత్తిడి నుంచి తప్పించుకోవడం ఎవరికీ సాధ్యం కాదు. కాకపోతే దాన్ని ఎలా హ్యాండిల్ చేస్తున్నాం అనేది ఎంతో కీలకం. కొందరు ఒత్తిడి ఉంటేనే సమర్థంగా పని చేయగలుగుతారు. ఇంకొందరు ఒత్తిడితో ఏ పనినీ సక్రమంగా చేయలేకపోతారు. కొందరు ఒత్తిడి ఉన్నా నింపాదిగా ఉండగలుగుతారు. మరికొందరు మానసిక ఒత్తిడికి లోనైతే విపరీతంగా చీకాకు పడిపోయి, ఎదుటివారి మీద అరిచేస్తూ ఉంటారు. కాబట్టి ఒత్తిడికి ఎలా స్పందిస్తున్నాం అనేది ఎవరికి వారు గమనించుకోవాలి. దానికి తగ్గట్టు ఒత్తిడిని తగ్గించుకునే మార్గాలైన యోగా, ధ్యానం లాంటివి అనుసరించాలి. అలాగే ఒత్తిడికి లోనై కుంగిపోయినంత మాత్రాన ఒరిగే ప్రయోజనం ఏదీ లేకపోగా, ఆరోగ్యం దెబ్బతింటుంది అనే 'సెల్ఫ్ అవేర్‌నెస్' ప్రతి ఒక్కరూ పెంచుకోవాలి. ఈ అవగాహన ఏర్పరుచుకోగలిగితే ఒత్తిడిని ఎలా హ్యాండిల్ చేయాలో అర్థమవుతుంది.



## తెల్లని బ్రెడ్ వద్దే వద్దు

ఎక్కువ శాతం ఇళ్లలో వైట్ బ్రెడ్ ఉదయం అల్పాహారంగా ఉంటూ ఉంటుంది. అయితే ఎక్కువ మంది ఇష్టంగా తినే వైట్ బ్రెడ్‌లో పోషకాలు తక్కువ, హానికారకాలు ఎక్కువగా ఉంటాయి. వైట్ బ్రెడ్ తయారీ విధానంలో గోధుమ పిండిని వేర్వేరు రసాయనాలతో బ్లీచ్ చేసి, తెల్లని పిండిగా మారుస్తారు. బెంజాయిల్ పెరాక్సైడ్, క్లోరీన్ డయాక్సైడ్, పొటాషియం బ్రోమేట్, రిఫైన్డ్ స్టార్చ్‌లను జోడించి గోధుమ పిండిని తెల్లగా మార్చడం జరుగుతుంది. ఈ రసాయనాలను తక్కువ పరిమాణంలో వాడడం వల్ల ఆరోగ్య నష్టం జరగకపోయినా, ఎక్కువగా వైట్ బ్రెడ్ తినడం వల్ల రసాయనాల పరిమాణం పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. అలాగే వైట్ బ్రెడ్ ద్వారా అందే క్యాలరీల శాతం కూడా ఎక్కువే! ఒక స్లైస్ వైట్ బ్రెడ్‌లో 77 క్యాలరీలు ఉంటాయి.

మధుమేహం: అత్యధిక గ్లైసెమిక్ ఇండెక్స్ మూలంగా తిన్న వెంటనే రక్తంలో గ్లూకోజ్ వేగంగా విడుదలై చక్కెర స్థాయి త్వరితంగా పెరిగిపోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి మధుమేహులు వైట్ బ్రెడ్‌కు దూరంగా ఉండడం మేలు.

అధిక బరువు: శరీర బరువును అదుపులో ఉంచుకోవాలనుకుంటే వైట్ బ్రెడ్ తినడం మానేయాలి. దీన్ని తినడంతో రక్తంలో త్వరితంగా పెరిగే చక్కెరను శరీరం అంతే వేగంగా వినియోగించుకోలేదు. దాంతో అదనపు గ్లూకోజ్ కొవ్వుగా మారి, ఊబకాయానికి దారి తీస్తుంది. రక్తంలో అధిక చక్కెర తీపి తినాలనే కోరికను పెంచుతుంది. దాంతో తీపి పదార్థాలు ఎక్కువగా తినడం వల్ల ఊబకాయులుగా మారతారు.

## రోగనిరోధక శక్తి -సర్వ రోగ నివారిణి

సమకాలీన యుగంలో తీవ్ర వైరస్ ఇన్‌ఫెక్షన్‌కు శతాబ్ది చరిత్ర కలదు. 1918 సం.లో స్పానిష్ ఫ్లూ విస్తరించి వేలాది మంది మృతి చెందటం, లక్షలాది మంది రోగగ్రస్తులవడం అందరికీ తెలుసు, నేటికి కూడా అమెరికాలో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ప్రతి పౌరుడు వైరస్ వ్యాక్సిన్ వేసుకోవడం, స్పానిష్ ఫ్లూ విశృంఖల విజృంభణకు ప్రతిబింబం. వైద్య వృత్తిలో సాధారణంగా నెలకొని ఉన్న నానుడి మందులతో వారం రోజులలో, మందు లేకుండా ఏడు రోజులలో వైరస్ ఇన్‌ఫెక్షన్ తగ్గుతుంది. ఈ నానుడి వల్ల ఏ వైరస్ ఇన్‌ఫెక్షన్‌ను అయిన మన రోగ నిరోధక శక్తి ఎదిరించగలదు. పరిష్కారం చూపగలదు అనేది ప్రస్ఫుటం అవుతుంది. జీవశాస్త్ర అధ్యయనంలో రకరకాల సూక్ష్మ క్రిముల ప్రమేయం అవి కలిగించే రోగాలు వాటి విశృంఖలత్వంపై ఎన్నో పరిశోధనలు పరిష్కారాలు మనం అందరికీ విదితమే.గత రెండు దశాబ్దాలుగా సూక్ష్మ క్రిముల నిరోధానికి ఎన్నో మందులు ఉత్పత్తి చేయటం జరిగింది. యాంటీ బయాటిక్స్ ఎక్కువ స్థాయిలో వినియోగించడం జరిగింది. దీని ప్రభావం నేడు మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ బ్యాక్టీరియా ఉద్భవించడానికి దారి తీసింది. ఈనాడు ప్రతి రోగి యాంటీ బయాటిక్స్ సెన్సిటివిటీ టెస్ట్ అనగా రోగి శరీరంలో ఉన్న సూక్ష్మ క్రిములు ఏ యాంటీ బయాటిక్స్‌కు స్పందిస్తాయి. ఏ యాంటీ బయాటిక్స్‌ను నిరోధిస్తాయి, అనే అంశం రోగ నిర్ధారణ పరీక్షలలో ప్రధాన భూమిక పోషిస్తుంది. ఈ మధ్య కాలంలో ఒక రోగికి మూత్ర నాళాలలో సూడో మోనాస్ అనే సూక్ష్మ క్రిమి వలన ఇన్‌ఫెక్షన్ సంభవిస్తే సెఫ్టోజిడైమ్ సహా పలు యాంటీ బయాటిక్స్ వినియోగించినప్పటికీ ఫలితం దక్కనప్పుడు యాంటీ బయాటిక్స్ సెన్సిటివిటీ టెస్ట్ చేయగా రోగి కేవలం సెఫ్టోజిడైమ్‌కే స్పందించడం జరిగింది.ఆ దశలో బయో గ్రీన్ రెమిడీస్ కంపెనీ ఉత్పత్తి బయోవిన్ క్యాప్సుల్స్‌తోపాటు సాధారణ యాంటీ బయాటిక్స్ ఆమాక్సిసిలిన్ కలిపి వాడితే వెంటనే జబ్బు నయం అయింది. అనగా ఆహార పదార్థాల నుంచి తయారు చేసిన బయోవిన్‌లో యాంటీ బయాటిక్స్ కన్నా అద్భుతంగా పని చేయటంలో అమాక్సిసిలిన్‌కు చేయూతనివ్వటం జరిగింది. ఈ అంశాన్ని లోతుగా పరిశీలిస్తే అర్ధం అయ్యే అంశం తరచుగా యాంటీ బయాటిక్స్ వల్ల వాటి వాటి ప్రభావం రోగంపై ఉండక పోవడం గమనార్హం. బయోవిన్‌లో వైరస్ మరియు బ్యాక్టీరియాను అంతమొందించే గుణంతోపాటు మన శరీరంలో ఉండే ఆరోగ్య కణాల జోలికి వెళ్లక పోవడం వలన మనకు ప్రకృతి సిద్ధంగా ఉండే రోగ నిరోధక శక్తిలో మార్పులు చెందకుండా తద్వారా రోగంపై విజయం సాధించడం జరిగింది. ఈ మధ్య ఇమ్యునో సప్రసంట్స్ అనే మందులు వాడకం కూడా అధికంగా జరుగుతోంది, ఎందుకంటే కొన్ని వ్యాధులు నయం చేసే మందులను మన రోగ నిరోధక శక్తి ఎదురుకోవటం వలన శరీరంలో పలు పెను మార్పులు జరగటం చూసాము. ఈ మార్పులు ఒక్కొక్కసారి ప్రమాదరకంగా కూడా ఉంటాయి. అందుకనే ఇమ్యునో సప్రస్సెంట్స్ వాడి రోగ నిరోధక శక్తిని తగ్గించి వ్యాధి నిరోధించడానికి మందులు వాడటం జరుగుతుంది.గత సంవత్సర కాలంగా ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ రోగ నిరోధక శక్తి ఉన్న వాళ్ల జోలికి వెళ్లకుండా లేని వాళ్ల మీదనే తన ప్రభావం చూపించడం జరిగింది, అనగా ప్రతి చిన్న రుగ్మతకు యాంటీ బయాటిక్స్, ఇమ్యునో సప్రస్సెంట్స్ వాడి మన రోగ నిరోధక శక్తిని నీరు కార్చడం మంచిది కాదు.మన శరీరంలో ఉన్న రోగ నిరోధక శక్తిని రక్షించుతూ పెంపొందించుకుంటూ ఉంటే ఎలాంటి చిన్న, పెద్ద వ్యాధులు రావు అని నిరూపితమైనది. సరైన పౌష్టిక ఆహారం తీసుకుంటూ ఉంటే మన రోగ నిరోధక శక్తి పెరిగి జబ్బులు వ్యాధులు రాకుండా కాపాడటం జరుగుతుంది.ఆహార ఉత్పత్తుల నుంచి తయారు చేసిన బ్లిస్ అనబడే మందు, బ్లిస్ బిస్కెట్ రెండు కూడా రోగ నిరోధక శక్తి పెంచడంలో తద్వారా వ్యాధులు నివారణలో ముందు ఉంటాయి అనేది నిరూపితం అయినది.శరీరంలో పౌష్టిక విలువలు ఉన్నచో బ్యాక్టీరియల్ మరియు వైరస్ ఇన్‌ఫెక్షన్ నిరోధించడం సులభం, అలాగే ఏ సూక్ష్మ క్రిములు గానీ వైరస్ గానీ దాడి చేసినప్పుడు కంగారు పడి జరిగే రోగ నిరోధక శక్తి స్పందన తద్వారా సంభవించే చావులు నుండి కూడా నివారణ పొందవచ్చు. రకరకాల మ్యుటేషన్స్ చెందుతూ బీభత్సం సృష్టిస్తున్న కరోనాను ఎదురుకోవడానికి రోగ నిరోధక శక్తి సరైన సమాధానం.

## నొప్పి నుంచి ఉపశమనానికి...



పాదాలు, మడమ నొప్పి కొందరిని తీవ్రంగా వేధిస్తాయి. అలాంటప్పుడు ఈ చిట్కాలు పాటించడం ద్వారా నొప్పి నుంచి తక్షణ ఉపశమనం పొందవచ్చు.

నీళ్లలో కొద్దిగా ఎప్సమ్ సాల్ట్ వేసి పాదాలు అందులో పెట్టాలి. నెమ్మదిగా మడమల దగ్గర మసాజ్ చేయాలి. ఇలా చేయడం వల్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో ఉన్న మెగ్నీషియం ఎముకల్లో నిలువ అవుతుంది. మెగ్నీషియం సల్ఫేట్‌నే ఎప్సమ్ సాల్ట్ అంటారు.


రోజ్‌మేరీ, లావెండర్, ఆలివ్ ఆయిల్ వంటి నూనెలతో మసాజ్ చేసుకోవడం వల్ల నొప్పి దూరమవుతుంది.

యాపిల్ సిడర్ వెనిగర్ ఎముకల్లో ఉన్న అదనపు కాల్షియంను తొలగించి ఉపశమనాన్ని అందిస్తుంది. గోరువెచ్చని నీళ్లలోకి కొన్ని చుక్కలు యాపిల్ సిడార్ వెనిగర్ వేసి పాదాలు పెట్టాలి.

నొప్పి ఉన్న చోట ఐస్‌ప్యాక్ పెడితే తక్షణ ఉపశమనం లభిస్తుంది.

నీళ్లలో ఒక టీస్పూన్ బేకింగ్ సోడా వేసి పేస్టులా చేసి నొప్పి ఉన్న చోట రాస్తే తొందరగా తగ్గుతుంది.

## అందం మరింత పెరుగు



ఆందమే ఆనందం. ముఖారవిందాన్ని పెంచుకోవటానికి మార్కెట్లో ఫేస్‌క్రీమ్స్‌పై ఆధారపడతారు కొందరు. అయితే మీ ఇంట్లోనే మేనిఛాయను మెరుగ్గా చేసుకోవచ్చు. పెరుగుతో చేసే ఫేస్‌ప్యాక్స్ కొన్ని తెలుసుకుందాం.

బౌల్‌లో సగం కప్పు పెరుగు తీసుకుని అందులోకి రెండు టీ స్పూన్ల శనగపిండి వేయాలి. రెండు టీ స్పూన్ల టొమాటో రసం వేయాలి. బాగా కలియబెట్టాలి.

పేస్టును ముఖానికి పట్టించుకోవాలి. ఐదు నిమిషాలయ్యాక మంచి నీటితో ముఖాన్ని శుభ్రపరచుకోవాలి.

బౌల్‌లో సగం కప్పు పెరుగు తీసుకోవాలి. అందులోకి ఆలివ్ ఆయిల్ వేసి కలియబెట్టాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి, 25 నిమిషాల తర్వాత కడిగేయాలి.

సగం కప్పు గట్టి పెరుగును తీసుకోవాలి. దానికి రెండు టేబుల్ స్పూన్ల తేనెను యాడ్ చేసి బాగా మిక్స్ చేయాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి పట్టించుకోవాలి. అరగంట తర్వాత కడిగేస్తే ఓ ఫ్రెష్ ఫీలింగ్ కలుగుతుంది.








## "లవ్ స్టోరీ" మేకర్స్ త్వరపడాలని చూస్తున్నారా.?

మన టాలీవుడ్ మ్యాజికల్ సినిమాల దర్శకుడు శేఖర్ కమ్ముల తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రం "లవ్ స్టోరీ". అక్కినేని యువ సామ్రాట్ నాగ చైతన్య హీరోగా నాచురల్ బ్యూటీ సాయి పల్లవి హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం భారీ అంచనాలు నెలకొల్పుకుని రెడీ అయ్యింది. అయితే చాలా కేర్ గా సినిమా షూట్ ని అంతటిని కంప్లీట్ చేసేసిన మేకర్స్ సినిమా విడుదలకు సరైన సమయం కోసం ఎదురు చూస్తున్నారు.నిజానికి గత ఏప్రిల్ నెలలోనే భారీ స్థాయి విడుదలకు ప్లాన్ చేసిన చిత్ర యూనిట్ కరోనా తీవ్రత మూలాన తాత్కాలికంగా నిలిపివేసింది. మరి ఇప్పుడు ఈ చిత్రం విడుదల విషయంలో మేకర్స్ త్వరపడాలని చూస్తున్నారట. ఎలాగో ఏపీలో థియేటర్స్ తెరుచుకోవడం మొదలు కానుంది దీనితో తొందరగానే ఈ సినిమాను విడుదల చెయ్యాలని మేకర్స్ అనుకుంటున్నారట. మరి తాజాగా సినీ వర్గాల్లో అయితే ఈ జూలై ఆఖరున జూలై 30న ఈ సినిమాని విడుదల చేస్తారని టాక్. మరి దీనిపై అధికారిక క్లారిటీ రాబల్సి ఉంది.

# అందాల రాక్షసి గట్టి బ్రాండే పట్టింది




ఈమధ్య కాలంలో స్టార్స్ కు రెండు చేతుల సంపాదన. ఎంత క్రేజ్ ఉంటే అంత సంపాదన అన్నట్లుగా పరిస్థితి ఉంది. చిన్న చిన్న కంపెనీల నుండి అంతర్జాతీయ స్థాయి కంపెనీల వరకు ఆయ కంపెనీల రేంజ్ ను బట్టి స్టార్స్ ను ఎంపిక చేసుకుని తమ ఉత్పత్తులను ప్రమోట్ చేస్తున్నారు. కొందరు హీరోయిన్స్ సినిమాల్లో పెద్దగా కనిపించకున్నా కూడా ఈ ప్రమోషనల్ హోర్డింగ్స్ మరియు కమర్షియల్ యాడ్స్ లో కనిపిస్తున్నారు. ఫేమ్ ఉన్నా లేకున్నా ఏదో ఒక కమర్షియల్ లో కనిపించే అవకాశాలు వస్తున్నాయి. అందాల రాక్షసి లావణ్య త్రిపాఠి కెరీర్ లో నిలకడగా సాఫీగా ముందుకు సాగుతుంది.పెద్ద ఎత్తున సక్సెస్ లు అందుకోలేక పోయినా కూడా మొదటి సినిమా ఇప్పటి వరకు కెరీర్ ను నెట్టుకుంటూ అయితే రావడంలో సక్సెస్ అయ్యింది. ఈ అమ్మడు తెలుగుతో పాటు సౌత్ లోని ఇతర భాషల్లో కూడా మంచి గుర్తింపును అయితే దక్కించుకుంది. అందుకే ఈమెకు ఒక మంచి కమర్షియల్ యాడ్ లో నటించే అవకాశం వచ్చింది. గతంలో సూపర్ స్టార్ మహేష్ బాబు.. కన్నడ స్టార్ పునీత్ లతో పాటు ఇంకా పలువురు బ్రాండ్ అంబాసిడర్స్ గా వ్యవహరించిన గోల్డ్ విన్నర్ కు ఇప్పుడు ఈమె రంగంలోకి దిగబోతుంది. గోల్డ్ విన్నర్ ఆయిల్ కంపెనీ వారు లావణ్య త్రిపాఠితో ఏడాదికి గాను ఒప్పందం చేసుకున్నారట.ఇటీవలే చెన్నైలో సదరు బ్రాండ్ కు కమర్షియల్ యాడ్ ను కూడా ప్రముఖ యాడ్ డైరెక్టర్ చిత్రీకరించాడట. అతి త్వరలోనే ఆ కమర్షియల్ యాడ్ బుల్లి తెరపై సందడి చేయబోతుంది. తెలుగు మరియు తమిళంతో పాటు ఇతర భాషల్లో కూడా లావణ్య నటించిన యాడ్ ప్రసారం కాబోతుంది. సినిమాల పరంగా కాస్త నిరుత్సాహం ఉన్నా కూడా ఎప్పటికప్పుడు ఆమెకు వస్తున్న ఆఫర్ల విషయంలో మాత్రం చాలా సంతృప్తిగానే ఆమె ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ ఏడాది రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చి కమర్షియల్ సక్సెస్ లు దక్కించుకోకున్నా కూడా తన అందంకు మరియు నటకు పాజిటివ్ రెస్పాన్స్ ను దక్కించుకోవడంలో సఫలం అయ్యింది.ముందు ముందు అయినా ఈ అమ్మడు కమర్షియల్ సక్సెస్ లను దక్కించుకుంటుందేమో చూడాలి. అందాల రాక్షసి తర్వాత చిన్న బ్రేక్ తీసుకున్న ఈమె ఆ తర్వాత వరుసగా సినిమాలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. పెద్ద హీరోల సరసన ఒక్క ఛాన్స్ కోసం వెయిట్ చేస్తున్న ఈ అమ్మడికి ఆ ఛాన్స్ వస్తుందా అనేది చూడాలి. ప్రస్తుతం ఈమె ఒకటి రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. అతి త్వరలోనే అవి పట్టాలెక్కే అవకాశం ఉంది.సినిమాలు మాత్రమే కాకుండా ఈమెకు వెబ్ సిరీస్ ల నుండి కూడా ఆఫర్లు వస్తున్నాయి. క్యూట్ గా ఒక పద్దతైన అమ్మాయిగా కనిపించే లావణ్య త్రిపాఠి అందాల ఆరబోత విషయంలో ఎప్పుడు కూడా వెనక్కు తగ్గదు. ఆమె సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల విందు చేస్తూనే ఉంటుంది.

## మొట్ట మొదటిసారిగా మహేష్ షూట్ అక్కడ.?



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న లేటెస్ట్ అండ్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ "సర్కారు వారి పాట" పై ఎలాంటి అంచనాలు ఉన్నాయో తెలిసిందే. ఈ సినిమాలో ఉండే ప్రతి అంశంపై కూడా వినిపిస్తున్న బజ్ తో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరుగుతున్నాయి.ఐరి ఇదిలా ఉండగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ ఇప్పుడు నెక్స్ట్ షెడ్యూల్ నిమిత్తం మళ్ళీ పలు లొకేషన్స్ లో మేకర్స్ షూటింగ్ కోసం డేట్స్ లాక్ చేశారు. మరి వచ్చే 12 నుంచి మహేష్ షూట్ ను షురూ చేస్తుండగా ఈ షూట్ లొకేషన్స్ లో మహేష్ మొట్ట మొదటి సారిగా వైజాగ్ లో షూట్ కి పాల్గొననున్నట్టు తెలుస్తుంది.తాను చేసిన ఇన్నేళ్ల సినిమాలో ఆక్చువల్ వైజాగ్ లొకేషన్స్ లో షూటింగ్ జరగలేదు కానీ ఇప్పుడు మొదటిసారి సర్కారు వారి పాట కి జరగనుందట. ఇప్పటికే దర్శకుడు పరశురామ్ వైజాగ్ షెడ్యూల్ నిమిత్తం అన్ని పనులు కూడా రెడీ చేసేసారట. అక్కడ కొన్ని కీలక ప్రాంతాల్లో ఇంపార్టెంట్ సన్నివేశాలను చిత్రాకరించనున్నారట. మరి దీనిపై మరింత సమాచారం రావాల్సి ఉంది.

# ఉపాసన 'మిస్టర్ సి' ముచ్చట్లు




మెగా వారి కోడలు ఉపాసన ఎన్ని రంగాల్లో తన ముద్రను వేస్తుందో చూస్తూనే ఉన్నాం. వైధ్య రంగం నుండి మొదలుకుని సేవా రంగం వరకు ఆమె అన్నింట కనిపిస్తూ ఉన్నారు. ఒక హెల్త్ మ్యాగజైన్ కు ఎడిటర్ గా కూడా ఆమె వ్యవహరిస్తూ బిజీగా ఉంటున్నారు. అంత బిజీలోనే ఆమె తన భర్త మరియు కుటుంబంకు సమయం కేటాయిస్తూనే ఉంటారు. రామ్ చరణ్ ప్రతి ప్రత్యేక సందర్భంలో కూడా ఆమె పక్కన ఉంటారు. ఇక రామ్ చరణ్ కు ముద్దుగా మిస్టర్ సి అంటూ పేరు పెట్టుకున్న ఉపాసన తాజాగా ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను వెల్లడించింది.రామ్ చరణ్ తో సమయం కేటాయించడం విషయమై ఆమె స్పందిస్తూ రెగ్యులర్ గా హాలీడేస్ కు వెళ్తూ ఉంటాం అంది. ఇక రామ్ చరణ్ ను మిస్టర్ సి అని ఎందుకు పిలుస్తారు.. ఆ పేరు ఎలా పెట్టారంటూ ప్రశ్నించగా ప్రత్యేకంగా కారణం అంటూ ఏమీ లేదన్నా ఆమె నాకు అత్యంత సన్నిహితంగా ఉండే వారికి నాకు నచ్చినట్లుగా బిరుదులు ఇచ్చుకుంటూ నిక్ నేమ్స్ పెట్టుకుంటూ పిలుచుకుంటూ ఉంటాను. అలా చరణ్ కు మిస్టర్ సి అని పిలుచుకుంటాను అంటూ ఆమె చెప్పుకొచ్చింది. సోషల్ మీడియాలో చరణ్ గురించి ఏ విషయం చెప్పాలన్నా కూడా ఆమె మిస్టర్ సి అంటూ పోస్ట్ చేస్తూ ఉంటుంది.ఇక వీళ్ల పెళ్లి అయ్యి దాదాపుగా పదేళ్లు కావస్తుంది. కాని ఇప్పటి వరకు పిల్లలు లేరు. వీళ్లతో పాటు పెళ్లి అయిన అల్లు అర్జున్ స్నేహా రెడ్డిలు ఇద్దరు పిల్లలతో ఎంజాయ్ చేస్తున్నారు. మెగా అభిమానుల్లో ఎప్పుడెప్పుడు చిరంజీవికి మనవడు వస్తాడా అనే ఆసక్తి ఉంది. ఆ విషయమై కూడా ఉపాసన స్పందించింది. తప్పకుండా సమయం వచ్చినప్పుడు అన్ని జరుగుతాయి. దేనికైనా ఒక సమయం రావాలి. ఆ సమయం కోసం వెయిట్ చేయాలన్నట్లుగా చెప్పుకొచ్చారు. కొందరు ఉపాసనకు పిల్లలు కనే ఉద్దేశ్యం లేదా అంటూ ప్రశ్నిస్తుండగా ఆమె మాత్రం ఖచ్చితంగా పిల్లలు కావాలి అన్నట్లుగా ఉపాసన వ్యాఖ్యలు చేశారు. చరణ్ ను తండ్రిగా చూడాలంటే అభిమానులు మరి కొన్నాళ్లు వెయిట్ చేయాల్సి రావచ్చు.ఇక రామ్ చరణ్ సినిమాల సంగతికి వస్తే రాజమౌళి దర్శకత్వంలో భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఆర్ ఆర్ ఆర్ సినిమా చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుంది. దాంతో పాటు చిరంజీవి ఆచార్య సినిమా లో కీలక పాత్రలో ఈయన కనిపించబోతున్నాడు. అంతే కాకుండా ఆచార్య సినిమా నిర్మాణంలో కూడా చరణ్ భాగస్వామి అనే విషయం తెల్సిందే. పెద్ద ఎత్తున అంచనాలున్న ఆచార్య సినిమా మరియు ఆర్ ఆర్ ఆర్ లు అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ రెండు సినిమా ల తర్వాత శంకర్ దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించబోతున్న సినిమాలో చరణ్ నటించబోతున్నాడు.

# ఆ ఛాన్స్ వదులుకున్నందుకు ఇప్పటికీ బాధే



బాలీవుడ్ లో సంచలనాల రాంగోపాల్ వర్మ తెరకెక్కించిన సర్కార్ అప్పట్లో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. బిగ్ బి అమితాబ్ బచ్చన్– అభిషేక్ బచ్చన్– కృష్ణకుమార్ మీనన్ ప్రధాన పాత్రలో నటించారు. బాక్సాఫీస్ వద్ద కోట్లు వసూలు చేసింది. పొలిటికల్ క్రైమ్ థ్రిల్లర్ కాన్సెప్ట్ తో సినిమా ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుంది. వర్మ తనదైన శైలి మేకింగ్ తో యాక్షన్ సన్నివేశాలతో రక్తి కట్టించారు.ఆర్జీవీ సృష్టించిన ప్రతి పాత్రా హైలైట్. ముఖ్యంగా ఇందులో వీరేంద్ర స్వామి అనే పాత్రను తెలుగు నటుడు జీవా పోషించారు. ఆ పాత్రలో జీవ నిజంగా జీవం పోసారనే చెప్పాలి. స్వామి పాత్రలో ఆహార్యం నటన అన్నీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.గుబురు గెబ్బం... మీసాలతో కనిపించే ఆ పాత్ర ఆద్యంతం ఆకట్టుకుంటుంది. అయితే ఈ పాత్రలో తొలుత టాలీవుడ్ వెటరన్ నటుడు తనికెళ్ల భరణికి అవకాశం దక్కిందన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ ఇంటర్వ్యూలో తనికెళ్ల భరణి స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. అయితే ఆ ఛాన్స్ వదులుకున్నందుకు తర్వాత చాలా బాధ పడ్డానని...ఇప్పటికీ బాధపడుతున్నానని తెలిపారు. జీవా నటించిన పాత్రలో నటించమని ముందుగా రామ్ గోపాల్ వర్మ కోరారుట. అందుకుగాను బాగా గెడ్డం.. మీసాలు పెంచాలని కోరారుట. కానీ అందుకు తనికెళ్ల భరణి ఇంట్రెస్ట్ చూపించక సున్నిశితంగా అవకాశం తిరస్కరించానని తెలిపారు.ఆ తర్వాత వర్మ అసిస్టెంట్ మరొకరు భరణి ఒప్పించే ప్రయత్నం చేసారుట. అప్పుడు తనకు ఫుల్ గా సినిమాలు ఉన్నాయని...డేట్లు సర్దుబాటు చేయడం కష్టం అవుతుందని అతన్ని ఒప్పించి పంపించేసినట్లు తెలిపారు. అయితే సినిమా రిలీజ్ అయిన తరవాత ఆ పాత్ర తానెందుకు చేయలేదని చాలా బాధపడినట్లు భరణి రియలైజ్ అయ్యారు. ఇలాంటి పాత్రలు అరుదుగా పుడతాయని వర్మ లాంటి వారే అలాంటి పాత్రల్ని సృష్టించగలరని కొనియాడారు. మొత్తానికి వర్మ మరోసారి మరో దిగ్గజ నటుడితో శభాష్ అనిపించుకున్నారు. ఆర్జీవీ మొదటి సినిమా శివకు తనికెళ్ల భరణి సంభాషణలు అందించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఈ జోడీ చాలా సినిమాలకు కలిసి పని చేశారు. భరణి తన సినిమాల్లో రచయితగా నటుడిగానూ సత్తా చాటారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com